
# మిసిమి

మాస పత్రిక

సెప్టెంబరు, 1993

వెల రూ. 5/-



# "Privileged" innocence



AP PTI

**Jaywardana Nilmini, 25, from Sri Lanka leaves court in Nicosia on Friday after being sentenced to three months' imprisonment for falsely claiming she had been gang-raped. The motive was to collect money from the government in compensation. Nilmini alleges that her husband in Sri Lanka threatened to divorce her unless she found ways of making more money to buy a house. She had claimed to have been raped by three men and videotaped by a woman in order to collect $100,000.**

# మిసిమి

***"All that we are is the product of what we have thought," is "We are what we think."*** **– Dammapada.**

సంపుటి 5 | సెప్టెంబరు 1993 | సంచిక 2

సంపాదకుడు: రవీంద్రనాథ్ ఆలపాటి

## విషయసూచిక


కె.కె.తో మధురవాణి – పురాణం సుబ్రహ్మణ్యశర్మ

డా॥ బి.ఎస్.ఎల్. హనుమంతరావు – టి. రవిచంద్

'సూటబుల్ బాయ్' – వి. కోమలి

ప్రేమించడం ఒక కళ – అన్నపరెడ్డి వెంకటేశ్వర రెడ్డి


విడిప్రతి రూ. 5/- వార్షిక చందా రూ. 60/-

ముఖచిత్రం

**Nude by the Wicker Chair (1929)**

Late works like this nude show Much's sensitive handling of colour and his concern with the quality of his painting. The mood is created by the model's shy, downcast head, which seems to isolate her in the light, airy room, and the cool colours which describe the contours of her body and the warm colours.

'మిసిమి' లో ప్రచురించే వ్యాసాలతో సంపాదకులు ఏకీభవించారనుకో నవసరం లేదు.

# LIVING DICTIONARY
## (DEVIL'S DICTIONARY)

*Compiled by*
AMBROSE BIERCE (1911)

**Influence,** *n.* In politics, a visionary *quo* given in exchange for a substantial *quid.*

**Infralapsarian,** *n.* One who ventures to believe that Adam need not have sinned unless he had a mind to - in opposition to the Supralapsarians, who hold that that luckless person's fall was decreed from the beginning. Infralapsarians are sometimes called Sublapsarians without material effect upon the importance and lucidity of their views about Adam.

**Ingrate,** *n.* One who receives a benefit from another, or is otherwise an object of charity.

**Injury,** *n.* An offense next in degree of enormity to a slight.

**Injustice,** *n.* A burden which of all those that we load upon others and carry ourselves is lightest in the hands and heaviest upon the back.

**Insurance,** *n.* An ingenious modern game of chance in which the player is permitted to enjoy the comfortable conviction that he is beating the man who keeps the table.

**Insurrection,** *n.* An unsuccessful revolution. Disaffection's failure to substitute misrule for bad government.

**Intention,** *n.* The mind's sense of the prevalence of one set of influences over another set; an effect whose cause is the imminence, immediate or remote, of the performance of an involuntary act.

**Interpreter,** *n.* One who enables two persons of different languages to understand each other by repeating to each what it would have been to the Interpreter's advantage for the other to have said.

**Interregnum,** *n.* The period during which a monarchical country is governed by a warm spot on the cushion of a throne. The experiment of letting the spot grow cold has commonly been attended by most unhappy results from the zeal of many worthy persons to make it warm again.

**Intimacy,** *n.* A relation into which fools are providentially drawn for their mutual destruction.

**Inventor,** *n.* A person who makes an ingenious arrangement of wheels, levers and springs, and believes it civilization.

**Irreligion,** *n.* The principal one of the great faiths of the world.

**Itch,** *n.* The patriotism of a Scotchman.

**Jealous,** *adj.* Unduly concerned about the preservation of that which can be lost only if not worth keeping.

**Jews-harp,** *n.* An unmusical instrument, played by holding it fast with the teeth and trying to brush it away with the finger.

**Joss-sticks,** *n.* Small sticks burned by the Chinese in their pagan tomfoolery, in imitation of certain sacred rites of our holy religion.

**Justice,** *n.* A commodity which in a more or less adulterated condition the State sells to the citizen as a reward for his allegiance, taxes and personal service.

**Kill,** *v.t.* To create a vacancy without nominating a successor.

**Kilt,** *n.* A costume sometimes worn by Scotchmen in America and Americans in Scotland.

**Kindness,** *n.* A brief preface to ten volumes of exaction.

**King,** *n.* A male person commonly known in America as a "crowned head", although he never wears a crown and has usually no head to speak of.

(ఇంటర్వ్యూ: ఊహాజనితం)

# కె. కె. తో మధురవాణి

– పురాణం సుబ్రహ్మణ్యశర్మ

(కొడవటిగంటి కుటుంబరావుగారు నేలమీద చాప వేసుకుని పొట్టకింద దిండువేసుకొని, ఒకచేత్తో సిగరెట్టు కాలుస్తూ, ఒకచేత్తో రాసుకుంటూ వుంటారు - గదిలోకి ప్రవేశం మధురవాణి).

మధురవాణి : చక్రపాణిగారూ మీరూ కరటక దమనకుల్లా కలసిమెలసి వుండేవారట -

కుటుంబరావు : అదేం పోలిక.... పాలూ నీళ్లలా కలిసివుండేవారమని అనక - తెనాలి నుంచీ ఫ్రండ్స్ మి.

మధురవాణి : తెనాలంటే గుర్తుకొచ్చింది. మీరు రాసిన కథలన్నీ తెనాలి నేపథ్యంలోంచే అని అంటారు. నిజమా?

కుటుంబరావు : నీకు విజయనగరం, విశాఖపట్నం ఎల్లాగో నాకు తెనాలి, మద్రాసు అల్లాగ.

మధు : మిమ్మల్ని తెలుగువారి చందమామ అంటారు. అవునా?

కుటుంబ : ఆ టైటిల్ నాకూ చక్రపాణికీ వర్తిస్తుంది. మా వెనక విశ్వం, చందమామ రామారావుకూడా వున్నారు. చందమామ లైబ్రరీ లాటిది ఎవరికీ లేదు.

మధు : విజయా నర్సింగ్‌హోమ్ మీద మీరేదో జోక్ పేల్చారట!

కుటుంబ : అదా - (నవ్వి) నేనూ చక్రపాణి నడుచుకుంటూ పేషంట్సుగా వెళ్ళి నర్సింగ్‌హోమ్‌లో వుండి డిస్చార్జి అయినపుడు స్ట్రెచర్ మీద బయటకు వచ్చాం అని పురాణంతో అన్నా. నీదాకా వచ్చిందీ!

మధు : కుటుంబరావుగారు దేవుళ్ళని నమ్మరుగాని దెయ్యాల్ని నమ్ముతారని మీమీద జోక్‌వుంది. ఏవంటారు?

కుటుంబ : (నవ్వి) నా చిన్నప్పుడు తెనాలిలో మాచుట్టాలావిడ ఒకర్తి వుండేది. ఆవిడ ఒంటిమీదకు గాలిసోకేది అనేవారు. ఆవిడ ఆస్థితిలో గాలి పీల్చేది. వదలినపుడు ఎంత గాలివదిలేదంటే అది ఎక్కడనుంచి వచ్చిందా అని ఆశ్చర్యపోయేవాడిని. ఒక మనిషి సాధారణంగా అంతగాలిని నిలిపివుంచడం అసాధ్యం.

మధు : అంచేత దయ్యాలు వున్నాయంటారు?

కుటుంబ : అదేకాదు. ఆవిడ గాలిసోకినప్పుడు అనేక భాషల్లో మాట్లాడేది. కవిత్వాలు అప్పజెప్పేది. మళ్ళా తెలివి వచ్చాక మామూలు మనిషి. ఏదో ఒకశక్తి లాటిది లేకుండా యిదంతా ఎలా జరుగుతుంది?

మధు : గురజాడ అప్పారావుగారు దయ్యాల్ని నమ్మలేదు, లుబ్ధావుధాన్లని వూరికే అలా భయపెట్టారుకాని. మీరేవిటి యిలాగ?

కుటుంబ : అప్పారావుగారు హేతువాది అంటాను.

మధు : మీ కమ్యూనిస్టులు గురజాడ వారినీ వీరేశలింగాన్నీ కామ్రేడితం చేసేశారు కదా!

కుటుంబ : గిడుగువారిని మర్చిపోయావు. అభ్యుదయ కవితోద్యమానికి ఆదిపురుషులన తగినవారు ఆ ముప్పురూ. తరువాత శ్రీ శ్రీ మహాప్రస్థానం దానికి మాగ్నాకార్టా అయి కూర్చుంది.

మధు : మీ కమ్యూనిస్టులు నెహ్రూని నమ్మి చెడిపోయారంటారు నిజమా?

కుటుంబ : నెహ్రూ ఆతడి సోషలిజం కబుర్లు మేం నమ్మలేదు. నెహ్రూ నిజస్వరూపం తెలంగాణా సాయుధపోరాటం తరువాత బయటపడింది.

మధు : తెలంగాణాలో పోలీసుచర్య తర్వాత హైదరాబాద్ పారిపోయిన భూస్వాములు వారి తైనాతీలు తిరిగి గ్రామాలలో ప్రవేశించి జాగీర్దార్లు, పటేలు, పట్వారీలు ప్రజలమీద జులుం చలాయించారంటే నెహ్రూ కాంగ్రెస్సే కారణం అంటారు.

కుటుంబ : నీకీ వివరాలన్నీ ఎలా తెలుసు? ఆనంద గజపతి కాలంనాటి వసంతసేనవి కదా!

మధు : పుచ్చలపల్లి సుందరయ్యగారి లెక్చర్లు విని వెంకటేశంవచ్చి నాతో ముచ్చటించే వాడు. నార్ల చిరంజీవి ప్రజాశక్తి, విశాలాంధ్ర తెచ్చి చదివి వినిపించేవాడు. తుమ్మల వెంకట్రామయ్యగారు అభ్యుదయకాపీలు మా యింట్లో పడేసేవాడు.

కుటుంబ : అయితే మావాళ్ళందర్నీ చెడగొట్టేశావన్నమాట (నవ్వు)

మధు : బాగుపడాలంటే ముందు చెడిపోవాలి కదా!

కుటుంబ : నీలో సెర్చిలైటు వేసి గాలించినా చెడు అనే పదార్థం లేనేలేదు కదా!

మధు : అవునూ మీరు కన్యాశుల్కం నోట్సు అని రాశారు, అవి ఏమయ్యాయి?

కుటుంబ : విశాలాంధ్రవాళ్ళూ వెయ్యలేదు. విరసంవాళ్ళూ వెయ్యలేదు.

మధు : మీ పూర్వీకులు -

కుటుంబ : అల్లపుడెప్పుడో మహారాష్ట్రనుంచివచ్చి యిక్కడ సెటిలయిన బాపతు అని విన్నా.

మధు : మీ అన్నగారుండేవారట వెంకటసుబ్బయ్య గారని....

కుటుంబ : మా అన్నయ్య కొటవటిగంటి వెంకటసుబ్బయ్య కవి, కథకుడు. ఆయన యింట్లోంచి వెళ్ళిపోయాడు. మళ్ళీ తిరిగి రాలేదు. బైరాగుల్లో కలిసిపోయాడం టారు. మమ్మల్ని చూడ్డానికి మారురూపాల్లో వచ్చాడంటారు. వెళ్ళిపోయిన వారిగురించి అదిగో వస్తాడు యిదిగో వస్తాడని అనుకోవడం ఎదురు చూడటం కుటుంబాల్లో సహజమేగదా!

మధు : మీ అన్నగారి కథలు పోగుచేసి ఒక పుస్తకం వేయలేకపోయారా!

కుటుంబ : ఏమిటో ఆ ఆలోచనే రాలేదు. వైతాళికుల్లో ముద్దుకృష్ణ ఒకటి అరా వేశాడు.

మధు : చదువు నవల మీ జీవిత చరిత్రలాటిది అంటారు. సత్యమేనా-

కుటుంబ : అప్పటి కుటుంబాల స్థితి, నా చిన్నతనం, నాటి వాతావరణం అందులో వున్నాయి.

మధు : మీరు చిన్నకథను మేడీజీ చేశార్ట - అవునా?

కుటుంబ : కథ రాయడం కష్టమేమీకాదు. ఎవరైనా రాయవచ్చు. కొత్తవాళ్ళు యువకులు బాగా రాస్తారు. యువకుల చేతుల్లోవుంది కథానిక. ఒక రచయిత రాసిన

పదికథలలో కన్నా పదిమంది రాసిన పది కథలలో వైవిధ్యం వుంటుంది అన్నాను.

మధు : ఉం కోటి మంచి ముక్క అన్నారు, ఆడవాళ్ళగురించి - అదేవిటమ్మా -

కుటుంబ : జీవితానికి కేంద్ర బిందువు స్త్రీ. స్త్రీ చుట్టూ విస్తరించి వుంటుంది జీవితం అన్నా.

మధు : మీకు ఎమోషన్ లేదు, ఉద్రేకంలేకుండా రాస్తారని అంటారు. అదేవిటి?

కుటుంబ : నేను సైన్స్ చదువుకున్నాను కాబట్టి నాది మొదటినుంచీ విశ్లేషణాత్మకమైన మార్గం. కవిత్వం నా వంటికిపడదు. కవుల దృక్పథంలేని వట్టి వచన రచయితని.

మధు : పాత రచయితలకి కొత్త రచయితలకి మధ్య అక్షాంశరేఖలా వున్నారంటారు మీరు. అంటే కుటుంబరావు తర్వాత వచ్చిన కథకులు ముందువచ్చిన కథకులు అని విడగొట్టి చూడాలంటారు కొత్త విమర్శకులు.

కుటుంబ : ఎవరాకొత్త విమర్శకులు?

మధు : మీమీద వ్యాసం రాస్తూ సుబ్రహ్మణ్యశర్మ అలాగన్నాడు. అతను మీ వారసుడా?

కుటుంబ : ఇది మళ్ళీ ఫ్యూడల్ ఆలోచన. జర్నలిజంలో నాతరవాతవాడు. కథక చక్రవర్తులు, మహాకవులు, కవి సమ్రాట్టులూ యిదంతా ఫ్యూడల్ సెటప్‌లోంచి వచ్చి మన్నిపట్టుకు పీడిస్తున్న బిరుదుల సంత.

మధు : బిరుదులంటే మీకు గిట్టదా?

కుటుంబ : ఇంగ్లీషులోలాగ మేజర్ రచయితలూ, కవులూ, మైనర్ రచయిలూ, కవులూ అని వుంటారుగాని యీ అనవసరపు టైటిల్స్‌ని ఎందుకు మోసుకుంటూ తిరగడం? కీర్తికాయం అసలు కన్నా బరువు.

మధు : మహాకవి శ్రీశ్రీ అంటే మహాకవి అన్నందుకు శ్రీశ్రీగారు సంతోషిస్తాడు కదా! అలాగే విశ్వనాథ వారు కవిసమ్రాట్ అన్నందుకూ.

కుటుంబ : అవన్నీ వీక్నెస్సులు - శ్రీశ్రీ అంటే చాలదా! విశ్వనాథ అంటే చాలదా?

మధు : మీ కమ్యూనిస్టులుకూడా యుగకవి, యుగకర్త అని బిరుదులు తగిలిస్తారు కదా మీరేమంటారు?

కుటుంబ : అవి కమ్యూనిస్టుల్లో కూడా యింకాపోని ఫ్యూడల్ వాసనలు. ఈ సొసైటీ నుంచేకదా వాళ్ళూ వచ్చింది. కమ్యూనిజం దేశంలో రాకముందు కమ్యూనిస్టులు ఊహించుకున్న సిద్ధాంతాల ప్రకారం మసలుకుంటారు. ఏంచేస్తాం? పేపరు టైగర్సు!

మధు : కమ్యూనిస్టులు దేశభక్తులు కారు. దేశభక్తి అనేది బూర్జువా లక్షణం - అంటారుట-

కుటుంబ : నీకు యీ మాటలు ఎవరు నేర్పారు?

మధు : గిరీశంగారు కొన్నాళ్ళు ఆరెస్సెస్‌లో తిరిగారు. అప్పుడాయన కొంతకాలం యాంటీ కమ్యూనిస్టు కూడా. అవును మీరు చందమామలో రహస్యంగా కమ్యూనిస్టు భావాల్ని ప్రచారంచేసేవారట నిజమేనా?

కుటుంబ : కథల్లో చిన్నపిసరు ప్రజలపక్షం గెలవడం అదీవుంటే, బీదవాళ్ళకు అన్యాయాలు జరిగితే, వాళ్ళు తిరగబడితే అదంతా మార్క్సిజమంటే ఎల్లాగ? నువ్వీ కొత్త తగూ ఓటి తీసుకురాకు. పైగా మాచక్రపాణిగారు యిట్టే కమ్యూనిస్టు వాసన పట్టేసి అల్లాటివేవీ రాకుండా జాగ్రత్తపడతాడు. ఇన్నేళ్ళ చందమామలో ప్రేమిం చాను, ప్రేమ అన్నమాట దొర్లకుండా జాగ్రత్తపడ్డాం. పిల్లల పత్రికలో పెద్దవాళ్ళ మాట అదెందుకు అని దాన్ని టాబూ చేశాడు.

మధు : చందమామ నేనూ చదువుతా - అందుకే అడిగా ఏమీ అనుకోకండి. మీకు హార్మనీ వచ్చా? సంగీతం అంటే చాలా యిష్టమని విన్నాను.

కుటుంబ : నేను చిట్టిబాబు వీణకచ్చేరి ఎక్కడ జరిగినా మా ఆవిడతో వెళ్ళి విని ఆనందించివచ్చేవాడిని. చిట్టిబాబు నన్ను ముందు వరసలో వచ్చి కూచోమనే వాడు. శ్రోతలతో కలిసిపోయి, వాళ్ళ వ్యాఖ్యానాలు ప్రశంసలు ఒక చెవినా, మీ కచేరీ మరొక చెవినా వింటూంటే గొప్ప థ్రిల్లింగా వుంటుంది. మనస్నే హోన్ని బయటపెట్టి అదిపాడు చేయకండి అని చిట్టిబాబును వారించా.

మధు : నాది బొబ్బిలి వీణ. నేను వాయిస్తూంటే వింటూ తన్మయులైపోయేవారు అప్పారావుగారు. మీకు కర్ణాటకమా, హిందూస్థానీయా ఏది అభిమానం?

కుటుంబ : హిందూస్థానీలో కరీంఖాన్, ఫయాజ్ ఖాన్, బడేగులాం ఆలీఖాన్ లాంటివారిని ఆరాధిస్తే - కర్ణాటకలో సెమ్మంగుడి, అరియకుడి, సుబ్బులక్ష్మి, చెంబై, మధురమణి, బాలమురళి వగైరాలని అభిమానిస్తా.

మధు : మరి సినిమా సంగీతంలో-,

కుటుంబ : సైగల్ని తప్ప ఎవర్నీ నేనంతగా మెచ్చుకోను.

మధు : లతామంగేష్కర్ గురించి ఏమంటారు?

కుటుంబ : లతామంగేష్కర్ కంటే ఆశాభోంస్లే గొప్ప గాయని అంటా. సంగీతంలో లత, గానంలో ఆశా ఒకరినొకరు మించుతారు.

మధు : మీది శ్రావ్యమైన గొంతు అని విన్నా.

కుటుంబ : నన్ను నేను పొగుడుకోను. నాకు హార్మనీ యిష్టం. వాయిస్తా - బొంబాయి వెళ్ళి బాలగంధర్వ, దీనానాథ్, మాస్టరు కృష్ణారావుల పాటలు ప్రత్యక్షంగా వినివచ్చా. మా అబ్బాయి రెండోవాడు ప్రసాద్ సితార్ బాగా వాయిస్తాడు.

మధు : పాత రికార్డులున్నాయా మీ దగ్గర.

కుటుంబ : అది నా హాబీ. ఒకసారి చిట్టిబాబును అడిగా - ఒకే రాగానికి రెండు వెర్షన్స్ వుంటాయా అని. వుండవు అన్నాడు. రెండురకాల ట్రీట్‌మెంట్స్ వుంటే వుంటాయి అన్నాడు.

మధు : అయితే మీది విమర్శనాత్మక పరిశీలన అన్నమాట. మీకు సినిమాలతో బాగాపరి చయం వుందిగా, ఎప్పుడైనా సినిమాల్లో నటించారా?

కుటుంబ : నిడుమోలు జగన్నాథ్ అప్పుడు యువక డైరెక్టర్, ప్రొడ్యూసర్. 'తారుమారు' 'భలేపెళ్ళి' అనే రెండు పొట్టి హాస్యచిత్రాలను తీశాడు. అందులో 'తారుమా రు'లో వేశాను. సంభాషణలు నేనే రాశా. సంగీతం రజనీకాంతరావ్.

మధు : కామమ్మ మొగుడ్ని కాకపోతే కర్రబుర్రా ఇవతల పారేయండి. లేచిపోతా - అన్న సామెత థీమ్‌మీద రాశారట ఏవిటి?

కుటుంబ : 'లేచిపోయిన మనిషి' పెద్ద కథ. భారతి రజతోత్సవ సంచికలో వచ్చింది. అది రేడియో నాటకంగాకూడా రాశాను. రజని ప్రోద్బలంతో.

మధు : కొత్త పత్రికలన్నిటిలో మీరు రాసింది ఏదో వుండేది లాంఛనంగా - వాళ్ళు అడిగేవారా?

కుటుంబ : పోనీ పాపం అని ఏదో ఒకటి రాసి పంపేవాణ్ణి వాళ్ళను నిరుత్సాహ పరచకుండా. నేను దేనికీ పొంగిపోలేదు. కుంగిపోలేదు.

మధు : శంకరాభరణం గూర్చి మీరేమంటారు?

కుటుంబ : కథలో గొప్పతనం యేమీలేదు. కాని తీసిన విధానం అందులో యువకుడు కానివాడిని కథానాయకుడుగా తీసుకోడం, నడివయస్సుదాటిన పాత్ర ప్రేమభావన - సినిమారంగంలో స్టార్ వాల్యూ సిస్టమ్‌ను శంకరాభరణం ధిక్కరించింది. ఇంకా చవకబారు సన్నివేశాలతో యువతరాన్ని పెడదారులు పట్టించే నిర్మాతలకు షాక్ యిచ్చింది.

మధు : కమ్యూనిస్టుగా యీ సినిమాని ఒప్పుకుంటారా?

కుటుంబ : అదే ఇందులో ఉన్న పెద్దచిక్కు. భూస్వామ్య విలువలను ప్రతిబింబిస్తూ వాటికి హారతిపట్టింది. అదీ గొడవ-

మధు : సినిమా నిర్మాతలు సినిమా కథలను తమ చిత్తం వచ్చినట్లు మారుస్తూ వుంటారుకదా! మీరేమంటారు?

కుటుంబ : రచయితలను ఆర్థిక వత్తిడితో అందుకు ఒప్పించడం వ్యభిచారం వంటిది.

మధు : చైనాలో గ్యాంగ్ ఆఫ్ ఫోర్‌ను నిర్బంధించడం ఎటువంటిది?

కుటుంబ : హువా కువో ఫెంగ్, తెంగ్ శియాబ్ ఫెంగ్ నాయకత్వంక్రింద నిర్బంధించడం సరైనచర్య. అయితే, కృశ్చేవ్‌కు తెంగ్ శియాబ్ ఫెంగ్‌కు ఏవీ తేడాలేదు.

మధు : మీరు విప్లవ రచయితల సంఘం పెట్టడానికి కారణం?

కుటుంబ : స్వాతంత్ర్యం మనకు వచ్చి యిన్ని దశాబ్దాలు దాటుతున్నా ప్రజల ఆర్థికస్థితి, సామాజిక దురాచారాలు పెరుగుతున్నాయ్ కాని తగ్గడంలేదు. బీదలను ఉద్ధరిస్తామని వారి ఓట్లతో గెలిచి ఆ తర్వాత భూస్వామ్య, ధనికవర్గాలకే అనుకూలంగా పాలించడం మామూలయిపోయింది. మార్క్సిస్టు సిద్ధాంతాలకు వారసులమనే వారు పంచవర్ష ప్రణాళికారచనకు కూర్చున్న మేధావులవలె - ఏయే చిట్కాలు ప్రచారంలో పెడితే, ఏయే పార్టీలతో పొత్తు కలుపుకుంటే ఎన్నికలలో అధికంగా లాభిస్తుంది అన్న చర్చలతో తలమునకలవుతున్నారు. ఇట్టి పరిస్థితిలో పీడిత ప్రజలను చైతన్యవంతులను చేసే ఆశయంతో రావిశాస్త్రి, వరవర రావు, కాళీపట్నం, కె.వి.ఆర్ మొదలైన రచయితలతో కలిసి విరసాన్ని స్థాపించాం.

మధు : ఏమండీ మీరు ఒక ట్రక్కుకు సరిపడ్డ రచనలు చేశారుకదా! పదికాలాలు నిలిచే ఒక గొప్ప పాత్రను సృష్టించలేకపోయారే?

కుటుంబ : (నవ్వి) అల్లాటివారు నిజంగా వుండరు నేటి వ్యవస్థలో - ఒకవేళ నా డిటెక్టివ్ కెయాస్ నిలుస్తాడేమో?

మధు : మీ హాబీలేవిటి?

కుటుంబ : తోటపని, ఫొటోగ్రఫీ

మధు : చందమామను మీరంతా పిల్లలకోసం చేసినా దాన్ని విరివిగా పెద్దవాళ్ళు చదువుతారని అంటారు - అవునా?

కుటుంబ : చందమామను నాచేతకూడా చదివిస్తున్నారు. హాయిగా బావుంటుంది. లేటుగా వస్తే కొట్టువాడితో దెబ్బలాడతా యింకా రాలేదేమని అన్నారు విశ్వనాథ సత్యనారాయణ గారు.

మధు : మీకు యిష్టమైనవి ఏవి?

కుటుంబ : ప్రముఖ చరిత్రకారుడు కోశంబి పరిశోధనలు, సుమేరియన్, బాబిలోనియన్, సిరియన్, ఈజిప్షియన్, హరప్పా - మొహంజదారో నాగరికతలగురించి, హిందూ సమాజపరిణామాల గురించి మాట్లాడడం యిష్టం నాకు.

మధు : మీరు ప్రతిదినం డైరీ రాసేవారా? ఏం రాస్తారండీ-

కుటుంబ : సామ్యూల్ పెప్పీస్‌లాగ. ఎప్పుడైనా చూస్తారుగా (శ్రీమతి వరూధిని చలసాని ప్రసాద్ యీపనికి పూనుకోవాలి). నేను ఇన్‌వాలీడ్ ని, ఎందుకండీ బ్రదకటం అంటే చందమామ రామారావు మీరు కలంవీరులు వుండాలి అలా అనేవాడు (నవ్వు).

మధు : మీ వ్యక్తిత్వంలోని ముఖ్య లక్షణం?

కుటుంబ : మనస్సుకీ దేహానికీ సోమరితనం అనేది లేకపోవడం.

మధు : మీ అలవాట్లలో ముఖ్యమైనది?

కుటుంబ : ఉత్తరాలకు వెంటవెంటనే జవాబులివ్వడం.

మధు : చాలామంది రచయితలు తాము చెప్పేది ఒకటి చేసేది వేరుగాను వుంటుంది. మీరూ-

కుటుంబ : రచయితగా నాకు ఏ అభిప్రాయాలు వుండేవో వ్యక్తిగా కూడానావి అవే భావాలు.

మధు : మీ నిజాయితీ నూటికి నూరుపాళ్ళు అన్నమాట. రామప్పంతులు, గిరీశాల్లా కాదు. పూజలు పునస్కారాలు వుండేవా?

కుటుంబ : లేవు. ఒకసారి మా పొరుగువాళ్ళు 'రాధాకళ్యాణం' నిమిత్తమై చందాలు వసూలు చేద్దామనివస్తే - రాధ ఎవరు? ఆమె కళ్యాణం తమరెందుకు చేయాలని అడిగా. వచ్చినవాళ్ళు తెల్లబోయి తిరిగి వెళ్ళిపోయారు.

మధు : మీరు తుడుపులు కొట్టివేతలు లేకుండా ఒక్కసారే ఎలా రాస్తారు?

కుటుంబ : రాసే వేగము, ఆలోచించే వేగమూ సమానంగా వుండాలి. ఏది ఎక్కువైనా కష్టమే. ఇది అభ్యాసంవల్ల సాధ్యం.

మధు : మీరు డాక్టర్ని ఓసారి మందలించారట కదా?

కుటుంబ : మానసికంగా నాకేవీ 'ముసలి' లక్షణాలుండేవి కావు. 1979లో నాకు బాగా

జబ్బుచేసింది. అప్పుడు బ్రెయిన్ స్పెషలిస్ట్ నాకు రోగ లక్షణాలను వివరిస్తూ 'ఎప్పటికైనా పోవలసిందేకదా' అన్న ధోరణిలో మాట్లాడితే అతన్ని కోప్పడి అది కర్మవాదం అవుతుంది వైద్యం కాదన్నాను.

మధు : మీరు కృష్ణశాస్త్రి కవితను సన్నాయి వాయిద్యంతో, శ్రీశ్రీ కవితను డోలుతోను పోల్చారటకదా! మరి విశ్వనాథ?

కుటుంబ : థణ థంగిణాం, థథోంగిణ థదిణాం
మద్దెలల మ్రోతలై కిన్నెరటు సోలి యిటుసోలి తుడుములా కదలాడెనే అని ఆయనే చెప్పుకున్నట్లు మద్దెలమోతలతో పోల్చవచ్చు.

మధు : మీరు చందమామకి కథలు చదవటం, ఎంపిక చెయ్యటం బ్రెయిన్‌వర్క్ అంటారా?

కుటుంబ : చందమామ ప్రచురణకు వచ్చే కథలు చదవటం కోడిరామమూర్తి గండెలమీద ఏనుగుని ఎక్కించుకున్నంత పని అది. తేలిక్కాదు.

మధు : జర్నలిజంలో మీ స్వానుభావం కొద్దిగా చెప్పండి?

కుటుంబ : ఇన్నేళ్ళు జర్నలిజంలో నానివుండి నేను నేర్చుకున్న దేమిటంటే వైజ్ఞానిక విషయాలు ఆకర్షించేది నూటికొక్కడిన్. అటువంటి వాటితో సర్క్యులేషన్ పెరగదు. కాని కీర్తి వస్తుంది. కీర్తి మామూలు పాఠకుల పత్రిక్కి ఏనాడూ కట్టబెట్టలేరు. డబ్బు లిచ్చుకుంటారు. సర్క్యులేషన్ పెంచుతారు. కొంత అప్రతిష్ఠకూడా తెస్తారు. అదీ సంగతి.

మధు : పత్రికల సర్క్యులేషన్ పెరగాలంటే ఏం చేయాలి?

కుటుంబ : రావిశాస్త్రి రచనలకు మాస్ రీడర్ రెస్పాండు కాదు. మనవాళ్ళుత్త వెధవాయిలోయ్ అన్నట్లు - వాడికి పట్టదు. సర్క్యులేషన్ పెరగాలంటే కాస్త శృంగారం గురించి, సర్కారు సారా లాంటిది పడాలి. జన బాహుళ్యానికి బేనాలిటీ యిష్టం.

మధు : షష్టిపూర్తి జరిగాక ఎలావుంది మీకు?

కుటుంబ : అక్కడక్కడ వచ్చిన నామీద వ్యాసాలు నన్ను చాలా డిప్రెస్ చేశాయి. ఏళ్ళు రాగానే సరా-

మధు : మీ తృతీయ వివాహం విశేషాలు చెప్పండి.

కుటుంబ : 1945లో మద్రాసులో కొమ్మూరి పద్మావతి ప్రథమ పుత్రిక వరూధినితో రిజిష్టరు పెళ్ళి జరిగింది. శ్రీశ్రీ, మా గోఖలే సాక్షి సంతకాలు చేశారు. బళ్ళారి రాఘవగారినుండి శుభాశీస్సులు.

మధు : మీ అభ్యుదయ భావాలు మీ ఉద్యోగాలు ఊడేందుకు చాలా దోహదం చేసినాయట కదా!

కుటుంబ : అవును. శంభుప్రసాద్ గారితో ఆంధ్రపత్రికలోంచి ఉద్యోగం మానేసి వచ్చేప్పుడు యిలా అన్నా: ఆంధ్ర సచిత్రవారపత్రికను మూడువేలనుంచి పాతికవేల దాకాతీసికెళ్ళాను. మీకు నామీద ఎంతకోపంవున్నా తిరిగి 25వేల నుంచి 3వేలకు తీసికెళ్ళడం మీతరం కాదు అని.

(ఇంకా వుంది)

# సుప్రసిద్ధ చరిత్రకారుడు
# డా॥ బి.ఎస్.ఎల్. హనుమంతరావు

- టి. రవిచంద్

ఆంధ్రుల చరిత్రను, సంస్కృతిని శాస్త్రీయ దృష్టితో, మానవత దృక్పథంతో పరిశోధన చేసిన సమకాలిక ఆంధ్ర చరిత్రకారులలో డా॥ బి.ఎస్.ఎల్. హనుమంతరావు సుప్రసిద్ధులు. ''తారీఖులు, దస్తావేజులు ఇవి కాదోయ్ చరిత్ర సారం'' అన్నట్టు ఆంధ్రుల చరిత్ర రచనలో, పరిశోధనలో సాంస్కృతిక, రాజకీయ, ధార్మిక, మత విషయాలకు ప్రాముఖ్యం ఇవ్వాలని అప్పుడే అది చరిత్ర రచన అవుతుందని భావించిన శాస్త్రీయ చరిత్రకారులలో ఆయన ప్రత్యేకస్థానం ఆక్రమిస్తారు. ''చరిత్ర కేవలం రాజకీయ సంఘటనల పట్టికకాదు. భిన్నరంగాల్లో మానవకృషి, ఆ కృషి ఫలితంగా మానవజీవితంలో దృక్పథంలో వచ్చిన పరిణామాలు అంటే నాగరికతా, సంస్కృతుల కథనం'' అని చరిత్రని వ్యాఖ్యానించిన డా॥ బి.ఎస్.ఎల్. హనుమంతరావు జూన్ 8వ తేదీన హైదరాబాద్‌లో మరణించారు. చివరిక్షణం వరకు తాను సత్యమని నమ్మిన చారిత్రక యథార్థాలని తన రచనలద్వారా నిర్మొహమాటంగా వెల్లడించిన ధైర్యశాలి ఆయన. 1946 సంవత్సరంనుంచి వివిధ విద్యాలయాల్లో, హైస్కూల్ టీచర్‌గా (కూచిపూడి హైస్కూల్), కళాశాల అధ్యాపకుడిగా (గుంటూరు హిందూ కళాశాల), విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా (నాగార్జున విశ్వవిద్యాలయం) పనిచేసిన డా॥ బి.ఎస్.ఎల్. హనుమంతరావు చరిత్ర బోధనలో, రచనలో, పరిశోధనలో లౌకికవాదిగా, మానవ వాదిగా తనదైన ప్రత్యేక వ్యక్తిత్వాన్ని నిలుపుకొన్నారు. అనర్గళం, అనితరసాధ్యం నామార్గం అనిపించుకున్నారు. నిజానికి సమకాలిక ఆంధ్ర చరిత్రకారులలో అరుదైన వ్యక్తిత్వం ఆయనది.

''మంచి గతమున కొంచెమేనోయ్'' అన్న మహాకవి గురజాడ విమర్శనాత్మక దృష్టితో, శాస్త్రీయ దృక్పథంతో కులమత సమస్యలను విశ్లేషించి కరుడుగట్టిన ఆ సామాజిక వ్యవస్థలపై నిశితమైన విమర్శ చేశారు. కులమత సమస్యల్ని తీవ్ర సమస్యలుగా పరిగణించటమే కాకుండా, వాటిని మూలంనుండి పరిశోధన చేసిన వారు సమకాలిక ఆంధ్ర చరిత్రకారులలో మరొకరు లేరంటే అతిశయోక్తి కాదు. కేవలం ప్రచారం కోసమో, లేక ఏదో ఒక కులంపైనో, వర్గంపైనో కోపంతోనో కులమత సమస్యల్ని విమర్శించలేదు. నిజమైన మానవవాదిగా కుల, మత, వర్గ, ప్రాంతీయ పరిధులుదాటి మానవ వ్యక్తిత్వం ఎదగాలని ఆకాంక్షించిన మానవవాద చరిత్రకారుడు డా॥ బి.ఎస్.ఎల్. హనుమంతరావు. ఆయన కేవలం చరిత్రకారుడు మాత్రమే కాదు. సాహిత్యవేత్త, ఉత్తమ అనువాదకుడు. తెలుగు భాషా సాహిత్యాలలో లోతైన కృషి చేశారు. ఆ సాహిత్య పరిజ్ఞానాన్ని, పాండిత్యాన్ని చరిత్ర రచనకు సాధనంగా ఉపయోగించుకున్నారు. ఆంధ్రుల చరిత్రపై ఆయన రచనకేవలం చరిత్ర గ్రంథంగానే కాకుండా సాహిత్య గ్రంథంగా కూడా కొనియాడబడింది. అందువల్లనే క్షేత్రయ్య, రామదాసు, వేమనల కవిత్వాన్ని గూర్చి ఇలా అనగలిగారు: ''క్షేత్రయ్యలో పచ్చి శృంగారానికీ, రామదాసులో భక్తి పారవశ్యానికి సాధనమైన కవిత్వం వేమనలో నీతి బోధకు సంఘ సంస్కార ప్రబోధానికి సాధనమయింది''

(ఆంధ్రుల చరిత్ర పే. 486). ఆయన చరిత్ర రచనల్లో పేర్కొనతగినవి (1) RELIGION IN ANDHRA (ఆంధ్రలో మతం). (2) ఆంధ్రుల చరిత్ర (ప్రాచీన, మధ్య యుగాలు). (3) THE AGE OF SATAVAHANAS (శాతవాహన యుగం) (4) INDIAN HISTORY AND CULTURE (భారతీయ సంస్కృతి - చరిత్ర). (5) GUNTUR THROUGH AGES (యుగ యుగాల్లో గుంటూరు). (6) భారతీయ సంస్కృతి - ఒక పరిశీలన. ఇవేకాకుండా అముద్రిత రచనలు కొన్ని ఉన్నాయి. అవి (1) ఆంధ్ర దేశంలో బౌద్ధ, జైన మతాలు. (2) BUDDHIST INSCRIPTIONS OF ANDHRA (ఆంధ్రదేశంలోని బౌద్ధ శిలాశాసనాలు). (3) SOCIAL MOBILITY IN MEDIEVAL ANDHRA (మధ్య యుగ ఆంధ్రలో సామాజిక చలనం). ఇంకా అసంఖ్యాకమైన రేడియో ప్రసంగాలు, వివిధ పత్రికల్లో ప్రచురించబడిన తెలుగు, ఆంగ్ల వ్యాసాలు, వివిధ సభల్లో చేసిన ప్రసంగవ్యాసాలు చాలా ఉన్నాయి. ఆయన చేసిన ప్రసంగ వ్యాసాల్లో ప్రత్యేకంగా పేర్కొనవలసినవి సమకాలిక ప్రాధాన్యత కలిగినవి రెండు ఉన్నాయి. అవి (1) FORMATION OF SOCIAL GROUPS AND MUTUAL RELATIONS IN ANDHRA (సామాజిక సమూహాల ఆవిర్భావం ఆంధ్రలో వాటి పరస్పర సంబంధం). (2) భారతదేశంలో కులవ్యవస్థ పుట్టు పూర్వోత్తరాలు. ఈ రచనల్లో డా॥ బి.ఎస్.ఎల్. హనుమంతరావు సత్యాన్వేషణా దృష్టి, మానవతా దృక్పథం ప్రస్ఫుటంగా వ్యక్తమవుతుంది.

ఆంధ్ర ప్రజా జీవితంపై బౌద్ధ, జైన మతాలు కలిగించిన ప్రభావాన్ని గూర్చి ఆయన సాధికారికమైన కృషి చేశారు. డా॥ బి.ఎస్.ఎల్.కి అవైదిక, అబ్రాహ్మణ మతాలైన బౌద్ధ, జైన మతాలపై ప్రత్యేకమైన అభిమానం, ఆసక్తి ఉన్నాయి. అందువల్లనే ఆంధ్రలో ప్రజా ఉద్యమాలుగా విస్తరిల్లిన బౌద్ధ, జైన మతాల్నిగూర్చి విశేషమైన కృషిచేసి సాధికారికమైన పరిశోధన ''రెలిజియన్ ఇన్ ఆంధ్ర'' (ఆంధ్రలో మతం) అనే గ్రంథాన్ని 1973లో వెలువరించారు. కర్ణాటక్ విశ్వవిద్యాలయానికి పి.హెచ్.డి డిగ్రీ కొరకు 1969-70 సంవత్సరాల్లో సమర్పించిన సిద్ధాంత వ్యాసమే ''ఆంధ్రలో మతం'' అనే గ్రంథం. దీనిలో అతి ప్రాచీనకాలం నుంచి క్రీ.శ. 1325 వరకు ఆంధ్రదేశంలో సంభవించిన మతపరిణామాల్ని అవలోకనం (Survey) చేశారు. ఆర్య వాఙ్మయంలో, బ్రాహ్మణ సాహిత్యంలో అనార్యదేశంగా, మ్లేచ్ఛ దేశంగా పరిగణింపబడ్డ ఆంధ్ర దేశంలోకి ప్రవేశించిన బ్రాహ్మణ మతం, బౌద్ధం, జైనం, హిందూ మతాలగూర్చి లోతైన అధ్యయనం దీనిలో కనిపిస్తుంది. ముఖ్యంగా బౌద్ధ, జైన ధర్మాలగూర్చి ఈ గ్రంథంలో ఆయన వెల్లడించిన అనేక చారిత్రక వాస్తవాల వల్ల దీనికి పండితలోకంలో విశేషమైన ఖ్యాతి లభించింది. జీన్ ఫిలియో జాట్, వి.వి. గోఖలే, జి.ఎస్. దీక్షిత్, ప్రొఫెసర్ కొత్త సచ్చిదానందమూర్తివంటి భిన్నశాఖలకి చెందిన పండితుల, మేధావుల ప్రశంసని ఈ గ్రంథం పొందింది. ఈ గ్రంథాన్ని గూర్చి ప్రొఫెసర్ జి.ఎస్. దీక్షిత్ (కర్ణాటక్ విశ్వవిద్యాలయం) ఇలా అన్నారు: ''ఆంధ్రలో బౌద్ధమతం పుట్టుక, పెరుగుదల, పతనాల గూర్చి డా. హనుమంతరావు చేసిన పునర్నిర్మాణం చాలా గొప్ప ప్రశంసకు తగియున్నది. బౌద్ధ ధర్మ అధ్యయనం అనేది అంతర్జాతీయంగా ఆసక్తి కలిగిన విషయం కాబట్టి ఆయన రచనలోకి ఈభాగం (బుక్-II) భారత దేశానికి అవతల (విదేశాల్లో)కూడా ఆసక్తి రేకెత్తిస్తుందని ఆశించవచ్చు.'' అదేవిధంగా ప్రొఫెసర్ కె. సచ్చిదానంద మూర్తి బౌద్ధమతంపై ఉన్న ఈ భాగాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. ''బి.ఎస్.ఎల్. హనుమంతరావు రాసిన 'రెలిజియన్ ఇన్ ఆంధ్ర' (బుక్-II) అనే గ్రంథం అతి ప్రాచీనకాలం నుంచి క్రీ.శ. 1325 వరకు ఆంధ్ర

దేశంలోని బౌద్ధమతాన్ని గూర్చి చాల చక్కగా రాసిన ఉత్తమగ్రంథం.'' ఈ విధంగా పలువురి ప్రశంసలు పొందిన ఈ పరిశోధన గ్రంథం సత్యదృష్టిగల పాఠకులకు, పరిశోధకులకు నాటికీ, నేటికీ అంతే ఆసక్తిని కలిగిస్తోంది.

గ్రంథ ప్రారంభంలో ఆంధ్రలోని మత పరిణామాలకి ఉపోద్ఘాతంగా రచయిత తెలిపిన చారిత్రక ఆధారాలు, వాఙ్మయాధారాలు, పురావస్తు ఆధారాలు, భౌగోళిక వివరాలు, ఆంధ్రుల తొలి విశ్వాసాలు - ఆచారాలు, బ్రాహ్మణ మతప్రచారం, బ్రాహ్మణ మతంపై అసంతృప్తి ఆందోళనలాంటివి వివరించడంద్వారా డా॥ బి.ఎస్.ఎల్. పాఠకుల్లో గ్రంథాధ్యయనంపై ఆసక్తి కలిగించారు. ఈ ఉపోద్ఘాతంలో ఆయన ఒక ఆసక్తికరమయిన అంశాన్ని ప్రస్తావించారు. బౌధాయన ధర్మ సూత్రంలో ఆర్యావర్తానికి అవతలవున్న దేశంలో చాతుర్వర్ణ్య వ్యవస్థ తెలియదని, అది మ్లేచ్ఛ దేశమని పేర్కొన్నట్టు ఒక శ్లోకాన్ని ఉదహరించారు. (చాతుర్వర్ణ్య వ్యవస్థానామ్ యస్మిన్ దేశే నవిద్యతె తమ్ మ్లేచ్ఛ విషయం ప్రాహు దార్యావర్తా దనంతరం, X, 43). చాతుర్వర్ణ్యం తెలియని ప్రాంతాన్ని మ్లేచ్ఛదేశంగా మనస్మృతికారులు పరిగణించినట్టు తెలుస్తుంది. మ్లేచ్ఛుడంటే అంటరాని వాడనే అభిప్రాయం చదువుకున్న వారిలోనే చాలా ప్రబలంగా ఉంది. ఆ అభిప్రాయం తప్పని ఈ శ్లోకం నిరూపిస్తుంది. మ్లేచ్ఛుడు, శూద్రుడు అనే పదాలకు నిజమైన అర్థం తెలియని వాళ్ళుకూడా ఇరవై సంవత్సరాలుగా అధ్యాపకులుగా పనిచేస్తున్నారని ఆయన ఈమధ్య ఒక సభలో ప్రసంగిస్తూ బాధపడ్డారు. మన చరిత్రగూర్చి చరిత్రను బోధించే అధ్యాపకులకే సరియైన అవగాహన లేదని ఆయన ఆవేదన.

ఆర్యీకరణలో భాగంగా బ్రాహ్మణవర్గం స్థానికులైన ఆటవిక జాతులవారిని (ఎబోరిజినల్స్) చాతుర్వర్ణ్య వ్యవస్థలో చేర్చుకున్నది. అలా స్థానికుడైన పురోహితుణ్ణి బ్రాహ్మణుడి స్థాయికి, స్థానిక రాజుని క్షత్రియుడి స్థాయికి బ్రాహ్మణవర్గం చేర్చుకుంది. అందువల్ల జన్మతః బ్రాహ్మణుడు, క్షత్రియుడు, వైశ్యుడు, శూద్రుడు అనే విభజన అర్థరహితమని తేలుతుంది. తొలిదశలో ఆర్య సంస్కృతిని ఆమోదించిన వారిని వర్ణవ్యవస్థలోకి వారిస్థానిక స్థాయినిబట్టి ఏదో ఒక వర్ణంలోకి చేర్చుకున్నారు. అందువల్ల అన్ని వర్ణాలలోకి స్థానిక ఆటవిక జాతులవారు చేరిపోయారు. కాబట్టి ''బ్రాహ్మణులు పవిత్రులు కాదు; శూద్రులు అపవిత్రులుకాదు'' అనే చారిత్రక సత్యాన్ని ఆయన ''రెలిజియన్ ఇన్ ఆంధ్ర'' (1970) నుంచి ''కుల వ్యవస్థ పుట్టు పూర్వోత్తరాలు'' (1992) అనే ప్రసంగ వ్యాసంవరకు పదేపదే చెబుతూ వచ్చారు. వర్ణ వ్యవస్థ పవిత్రతను, శాస్త్రీయతను పటాపంచలు చేశారు. వర్ణవ్యవస్థ పునాదులకు వెళ్ళి పరిశీలిస్తే ఈ విభేదాలు, భేషజాలు, పట్టింపులు, వైషమ్యాలు అర్థరహితమని డా. బి.ఎస్.ఎల్. నిశ్చితాభిప్రాయం. సమకాలిక ఆంధ్రదేశంలో కులవ్యవస్థని ఇంత నిశితంగా పరిశీలించిన, పరిశోధించిన చరిత్రకారుడు మరొకరు లేరంటే అతిశయోక్తి కాదు. ఇలా కుల వ్యవస్థని మూలంనుండి విశ్లేషించి చూస్తే అది కూకటి వేళ్ళతో కూలిపోతుందని ఆయన ప్రగాఢంగా ఆశించారు.

ఉత్తర భారతంనుంచి దక్షిణ భారతదేశానికి బ్రాహ్మణమతం ప్రవేశించిన తర్వాత ఆర్యీకరణ జరిగింది. ఉత్తర భారత ప్రభావానికి గురయిన దక్షిణాది రాష్ట్రాల్లో ఆంధ్రదేశం మొదటిది. అందువల్లే ఆంధ్రరాష్ట్రం ఉత్తర భారత సంస్కృతికి, దక్షిణ భారత సంస్కృతికి (ఆర్య-ద్రావిడ సంస్కృతులు) కేంద్రస్థానమయింది. ఆంధ్రదేశంలో బ్రాహ్మణ మతం

పురోగమించి, స్థిరపడిన తర్వాత బౌధాయన, ఆపస్తంబులు దక్షిణ భారతంలోనే ధర్మ సూత్రాలు రచించారు. వీరిలో ఆపస్తంబుడు ఆంధ్రుడనే అభిప్రాయం బలీయంగా ఉంది. ''హిస్టరీ ఆఫ్ ధర్మశాస్త్ర'' రచించిన పి.వి. కానె ఆపస్తంబశాఖ దక్షిణా పథంలోనే పుట్టిందని, బహుశా ఆంధ్రదేశమే దాని జన్మస్థలమని అభిప్రాయపడ్డాడు. ఈవిధంగా ఆంధ్రలో ప్రచారమై బలపడ్డ బ్రాహ్మణ మతంపై ఉత్తర భారతంలో పెరిగినటువంటి అసంతృప్తి పెరిగింది. ఉత్తర భారతదేశంలో క్రీ.పూ. 6వ శతాబ్దం ఆధ్యాత్మిక అసంతృప్తి (Spiritual Unrest) కాలంగా పరిగణించబడింది. ఈ ఆధ్యాత్మిక అసంతృప్తి మనకు ఉపనిషత్తుల్లో, వివిధ దర్శనాల్లో ప్రతిబింబించింది. ఆ అసంతృప్తిలో భాగంగా ప్రజలు వైదిక కర్మకాండని, వర్ణ వ్యవస్థ ప్రామాణికతను, ఆధిక్యతని సందేహించడం, ప్రశ్నించడం ప్రారంభించారు. దాని ప్రతిధ్వనులు ఆంధ్రదేశాన్ని కూడా తాకాయనడలో ఏమాత్రం అహేతుకత లేదంటారు బి.ఎస్.ఎల్. మగధలో మాదిరి ఆంధ్రదేశంలో కూడా బ్రాహ్మణ మతాన్ని దానిలో అంతర్భాగమైన ఖరీదైన కర్మకాండని, వర్ణ వివక్షతల్ని అంగీకరించని, ఆమోదించని ప్రజలు ఉన్నారు. ముఖ్యంగా నాగ, యక్ష తెగలు బ్రాహ్మణ సామాజిక వ్యవస్థపై తిరుగుబాటు ప్రకటించారు. అదేవిధంగా మేధారంగంలో కూడా అసంతృప్తి బయలుదేరింది. ఈ ఆధ్యాత్మిక అసంతృప్తిని సుత్తనిపాత, మహావంశ, మజ్ఝిమనికాయం వంటి బౌద్ధ గ్రంధాలు కథల రూపంలో గ్రంథస్థం చేశాయి. మజ్ఝిమనికాయంలో కొష్ఠిలుడు అనే బ్రాహ్మణ పండితుడి ఉదంతం ఒకటి ఉంది. దాని ప్రకారం - కొష్ఠిలుడు బుద్ధుడి ప్రధాన శిష్యుల్లో ఒకడైన సారిపుత్తిడి మేనమామ. బ్రాహ్మణమత సాహిత్యంలో గొప్ప పండితుడు. కాని దక్షిణాపథంలో లోకాయత సిద్ధాంతాన్ని అధ్యయనం చేయటానికి వస్తాడు. ఈ ఉదంతంద్వారా రెండు విషయాలు విశదమవుతున్నాయంటారు డా॥ బి.ఎస్.ఎల్. (1) కొష్ఠిలుడు ఉత్తర భారతంలో బ్రాహ్మణ సాహిత్యంలో సంపాదించిన పాండిత్యంతో అసంతృప్తి చెందాడు. (2) లోకాయతం వ్యవస్థీకృతమైన తొలిభారతీయ భౌతిక వాద చింతన. అది దక్షిణ భారతదేశంలో విస్తృతమైన ప్రచారంలో ఉంది. దక్షిణ భారతంలో కొష్ఠిలుడు దీర్ఘనఖ పేరుతో పరివ్రాజకుడిగా మారాడు. దీర్ఘనఖ ఉదంతం ద్వారా పరివ్రాజక సంప్రదాయం దక్షిణా పథంలో బాగా ప్రచారంలో ఉందని, బ్రాహ్మణ వాదానికి వ్యతిరేకంగా అసంతృప్తి తీవ్రమయిందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో బౌద్ధం దక్షిణాపథంలో (ఆంధ్రలో) ప్రవేశించింది. అందువల్లనే డా॥ బి.ఎస్.ఎల్. హనుమంతరావు ఇలా అంటారు : "The discontent against Brahminical System formed the background for the rise and spread of Buddhism" (బ్రాహ్మణమత వ్యతిరేక అసంతృప్తి బౌద్ధమతం ఉదయించటానికి, వ్యాపించటానికి నేపథ్యంగా రూపొందింది). ఆంధ్రదేశంలో ప్రజల్ని ఆకర్షించిన మతం బౌద్ధం. దాదాపు వెయ్యి సంవత్సరాల (క్రీ.పూ. 400 - క్రీ.శ. 600) ఆంధ్రదేశ చరిత్రలో ఘనమైన స్థానాన్ని పొందింది. ఆంధ్రదేశంలో అది ప్రజాఉద్యమంగా, ప్రభంజనంగా వ్యాపించింది. ఆంధ్రదేశంలో బౌద్ధమత వ్యాప్తిలో కనిపించే ఆసక్తికర పరిణామం, అది రాజాదరణ లేకుండా స్వతంత్రంగా ప్రజాభిమానంతో ప్రజా ఉద్యమంగా వ్యాపించటమేనంటారు డా॥ బి.ఎస్.ఎల్. హనుమంతరావు. నాటి శాసనాలవల్ల ఏ ఏ వర్గాలు విశేషంగా బౌద్ధాన్ని అభిమానించాయో తెలుస్తుంది. బౌద్ధాన్ని పోషించింది, ఆదరించింది రాజ్యాధిపతులు కాదు; సామాన్య ప్రజలు, స్త్రీలు, చేతి పనులవాళ్ళు, వ్యాపార వర్గాలు. వీళ్ళ ఆదరణతో, అభిమానంతో ఆంధ్రదేశంలో బౌద్ధం మహోద్యమంగా విరాజిల్లింది. బౌద్ధం ఇంత విశేషంగా ఆంధ్ర ప్రజల్ని ఆకర్షించటానికి ప్రధానకారణం, వారు ఆశిస్తున్న నూతన

సామాజిక నిర్మాణం జాతి, మత, వర్ణ విభేదాలతో ప్రమేయం లేనిది దానిలో కనిపించటమే. ఆటవిక తెగలవారిలో, సామాజికంగా వెనుకబడిన వర్గాలలో సామాజిక ఊర్ధ్వ చలనానికి బౌద్ధం ఎంతో తోడ్పడింది. బౌద్ధం తర్వాత క్రీ.శ. 6-7 శతాబ్దాలలో ఆంధ్రదేశంలో ప్రవేశించిన జైనం కూడ సామాజిక ఊర్ధ్వ చలనానికి, పురోగమనానికి దోహదం చేసింది. అందువల్లనే స్త్రీలు, వ్యాపారస్థులు, సామాన్య ప్రజానీకం, చేతిపనుల వాళ్ళు బౌద్ధాన్ని స్వీకరించారు, అభిమానించారు, ఆదరించారు, అభివృద్ధి చేశారు. అమరావతి శాసనాల్లో ఒకదానిలో 'విధిక' అనే చర్మకారుడు వేయించిన దాన శాసనం లభించింది. ఆయన తన కుటుంబ సభ్యులతో బౌద్ధ స్థూపాన్ని సందర్శించి పూర్ణఘటంతో వున్న ఫలకాన్ని స్థూపానికి దానంచేశాడు. సమాజంలోని అట్టడుగు వర్గాల్ని బౌద్ధం విశేషంగా ఆకర్షించిందనటానికి ఇదే మంచి ఉదాహరణ. ఈనాటి కులవ్యవస్థ పరిభాషలో చెప్పాలంటే 'విధిక' చర్మకారుడు పంచమ కులస్థుడు. ఆంధ్రదేశంలో ఏ హిందూ దేవాలయానికి ఒక ''పంచముడు'' దానంచేసిన సంఘటన కనిపించదు. ఈవిధంగా బౌద్ధం ఆంధ్రలో బహుజనుల ఆదరణని, అభిమానాన్ని పొందింది.

ఆచరణలో బౌద్ధం అనే శీర్షిక క్రింద డా॥ బి.ఎస్.ఎల్. హనుమంతరావు బౌద్ధంలోని సర్వ సమభావాన్ని (కాస్మొపొలిటన్ స్పిరిట్) ప్రత్యేకంగా వివరించారు. బౌద్ధ క్షేత్రాలలో లభించిన శాసనాలలో వేటిలోకూడ కులాల ప్రస్తావనలేదంటారు. సర్వసమ భావాన్ని బౌద్ధం ప్రోత్సహించిందనటానికి చక్కని తార్కాణం 'విధిక' చర్మకారుడు వేయించిన దానశాసనం అంటారు. బౌద్ధ క్షేత్రాలకి బ్రాహ్మణులు చేసిన దానాలు దాదాపు కనిపించవని, ఒకే ఒక శాసనం శాలిహుండంలో మాత్రం లభించిందని పేర్కొంటారు. ఇదే విషయాన్ని ఇరవై సంవత్సరాల తర్వాత చేసిన ఒక ప్రసంగ వ్యాసంలో మరల ప్రస్తావించి ఇలా అన్నారు: ''అమరావతి, నాగార్జునకొండ మొదలైనవి చాలా ప్రాచీన బౌద్ధ క్షేత్రాలు. అమరావతిలో 150 శాసనాలు దొరికాయి. నాగార్జునకొండలో 70-80 శాసనాలు దొరికాయి. ఈ శాసనాలు వేటిలోకూడా కులాల గురించిన ప్రసక్తి లేదు. ఆఖరికి బ్రాహ్మణ అనే పదంకూడా మనకు కనిపించదు. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర అనేపదాలు ఏవీ ఈ శాసనాలలో కనపడవు. అయితే వాటికి చాలామంది దానధర్మాలు చేశారు. వాటిలో వృత్తిపరమైన పేర్లున్నాయి. ఇవి ఎంతవరకు? క్రీ.శ. మూడవ శతాబ్దంవరకు. ఈ క్రీస్తుశకం మూడవ శతాబ్దంవరకు ప్రజల్లో కులచైతన్యం (Cast econsciousness) అనేది లేదు'' (కులాల పుట్టు పూర్వోత్తరాలు, కమ్యూనిజం ప్రత్యేక సంచిక, భారతదేశంలో కులవ్యవస్థ, పే.8, 1992). ఏమయినా బౌద్ధం సమాజంలోని పై వర్గాల, వర్ణాల ప్రజలకంటే క్రింది వర్ణాల, వర్గాల ప్రజల్నే అపరిమితంగా ఆకర్షించిందనటంలో సందేహంలేదు. అందువల్లనే పూర్వమీమాంస దార్శనికుడు కుమారిలభట్టు వేదాలకి అవతలవుండే చతుర్థ వర్ణం, క్రింది కులాల ప్రజల్నే బౌద్ధ విశేషంగా ఆకర్షించిందంటాడు.

మహాయాన బౌద్ధానికి ఆంధ్ర జన్మస్థానమని చెప్పడానికి ఎక్కువ చారిత్రక ఆధారాలు ఉన్నాయని, మహా సాంఘిక, చైత్యక సిద్ధాంతాలు క్రమంగా మహాయానశాఖ ఆవిర్భావానికి దారితీశాయని, మహాయాన బౌద్ధులకు ప్రామాణిక గ్రంథమైన ''ప్రజ్ఞాపారమిత శాస్త్రం'' ఆంధ్ర బౌద్ధుల మేధాకృషి జనితమని డా॥ బి.ఎస్.ఎల్. హనుమంతరావు అభిప్రాయపడ్డారు. మహాసాంఘిక బౌద్ధులకు ధాన్యకటకం (అమరావతి) ప్రధాన కేంద్రస్థానమని మహాసాంఘి

కుల్ని స్థానికంగా చైత్యక వాదులనిపిలుస్తారని, వారే చారిత్రక బుద్ధుడికి 'లోకోత్తర' లక్షణాలు ఆపాదించి నైతిక ప్రవర్తనకు, స్వయం కృషికి ప్రాధాన్యతను ఇచ్చిన బౌద్ధంలో పూజా విధానాన్ని, ఆరాధనని ప్రవేశపెట్టి ఆకర్షణీయమైన మతంగా పెంపొందించారని కూడ ఆయన అభిప్రాయపడ్డారు. తర్వాత కాలంలో జరిగిన పరిశోధనలు ఆయన అభిప్రాయాల్ని బలపరుస్తున్నాయి. మహాయాన బౌద్ధాన్ని గొప్ప ప్రజాఉద్యమంగా పెంపొందించి, దానికొక మహత్తరమైన దార్శనిక వ్యవస్థను (మాధ్యమిక వాదాన్ని) అభివృద్ధి చేసినవాడు ఆచార్య నాగార్జునుడని అనేకమంది దేశ, విదేశీ పండితుల మాదిరి ఆయన అభిప్రాయపడుతున్నారు. భారతీయ చరిత్రలో నాగార్జునుడిది అద్వితీయమైన స్థానమని (unique place), ఆయన ఆంధ్రుడని డా॥ బి.ఎస్.ఎల్. అంగీకరించారు. నాగార్జునుడు దక్షిణాపథంలోని ''వేదలి'' ప్రాంతం వాడని లంకావతార సూత్రం పేర్కొంటుంది. వేదలి ఆంధ్రలోని ఒక గ్రామమని, ఆంధ్రలోని బ్రాహ్మణుల్లో 'వేదుల' అనే ఇంటిపేరు గలవారున్నారు అని అభిప్రాయపడ్డారు. ఆంధ్రలోని ఇంటి పేర్లలో చాలావరకు స్థలనామాలేనంటూ, తమ ఇంటిపేరు భట్టిప్రోలని, అదిచాల ప్రసిద్ధి చెందిన బౌద్ధ తీర్థమని పేర్కొన్నారు (My family name is Bhattiprolu, the famous Buddhist Thirtha, రెలిజియన్ ఇన్ ఆంధ్ర, పే.110) నాగార్జునుడు ఆంధ్రుడనే వాదాన్ని ప్రముఖ ఆంధ్రబౌద్ధ పండితుడు డా॥ జి.వి. కృష్ణారావు ''విగ్రహ వ్యావర్తని''ని (నాగార్జునుడి దార్శనిక గ్రంథాల్లో ముఖ్యమైనది) సంస్కృతంనుండి తెలుగులోకి అనువాదంచేసి, దానికి రాసిన ముందుమాటలో పేర్కొన్నారు. ఆయన అభిప్రాయంతో డా॥ బి.ఎస్.ఎల్. అంగీకరిస్తున్నారు. నాగార్జునుడి రచనల్లో ఆంధ్రలో బాగాప్రచారం పొందిన రచన ''సుహృల్లేక'' (స్నేహితునికి లేఖ) అని చైనా యాత్రికుడు ఇత్సింగ్ క్రీ.శ. ఏడవ శతాబ్దంలో ఆంధ్రదేశంలో పర్యటించినప్పుడు పిల్లలు దాన్ని కంఠస్థం చేస్తుండేవారని, పెద్దలు జీవితాంతం అధ్యయనం చేసే వారని రాశారు.

నాగార్జునుడి తర్వాత ప్రసిద్ధుడైన మహాయాన దార్శనికుడు ఆర్యదేవుడు దక్షిణ భారతదేశస్థుడని, బహుశా ఆంధ్రుడయి వుండవచ్చునని అభిప్రాయపడ్డారు. ఈ ఇద్దరు మహాయాన దార్శనికుల్ని బ్రాహ్మణ మతస్థులు హత్య చేసారని డా॥ బి.ఎస్.ఎల్. గట్టిగా విశ్వసించారు. ఆయన తెలుగులో రాసిన ''ఆంధ్రుల చరిత్ర''లో నాగార్జున, ఆర్యదేవుల హత్యోదంతాన్ని వెల్లడించారు. ''కథా సరిత్సాగర గాథ విశ్వసనీయమే అయితే నాగార్జునుడొక కుట్రకు బలియైనాడు. అతని ప్రచారంతో బౌద్ధం కొత్త శక్తిని సంతరించుకొని విజృంభించడాన్ని సహించలేని బౌద్ధ మతస్థులు అతని హత్యకు కారణమై యుండవచ్చు. అతని తర్వాత ఆచార్య పీఠాన్ని అలంకరించిన ఆర్యదేవుడు సయితం ఆంధ్రుడేకాని ఇతడు కూడ బ్రాహ్మణుల చేతుల్లో మరణించినాడు'' (పే. 87). ఇక్కడొక వాస్తవాన్ని మనం గుర్తించాలి. బౌద్ధం ఎన్ని శాఖలుగా చీలినా, ఎన్ని రూపాలు ధరించినా వర్ణవ్యవస్థను ఎట్టి పరిస్థితిలోను అంగీకరించలేదు. అందువల్లనే దార్శనికంగా నాగార్జునుడి శూన్యవాదం శంకరుని మాయావాదానికి మార్గదర్శి అయినా, సామాజికంగా బౌద్ధుల విప్లవాత్మక భావాల్ని బ్రాహ్మణమత ప్రతినిధియైన శంకరుడు అంగీకరించలేదు. సామాజిక సమానత్వాన్ని చివరివరకు ప్రచారంచేసిన బౌద్ధంలోని ఏశాఖయినా బ్రాహ్మణ మతస్థులకు ద్వేషం అనడంలో సందేహంలేదు. ఆకారణం వల్లే శంకరుడు తాత్వికంగా మాధ్యమిక వాదానికి (నాగార్జునుడికి) ఎంత సన్నిహితంగా వచ్చినా, ఆ వాస్తవాన్ని తనరచనల్లో ఎక్కడా వ్యక్తీకరించకపోగా, నారిపై పసలేని

వాదనల్ని ''బ్రహ్మ సూత్ర భాష్యం''లో చేశాడు.

ఆంధ్రలో బౌద్ధం కేవలం ప్రజా ఉద్యమంగా బయలుదేరి దాని సాంస్కృతిక, రాజకీయ చరిత్రను ప్రభావితం చేయటమే కాకుండా, బౌద్ధాన్ని దార్శనికంగా అభివృద్ధి చేసిన దార్శనికుల్ని తయారు చేసింది. ఈ బౌద్ధాచార్యులు ధార్మిక, దార్శనిక అధ్యయనంలోనేగాక లౌకిక విద్యలైన తర్కశాస్త్రం, రాజకీయ శాస్త్రం, వ్యాకరణం వంటి వాటిల్లోకూడా ఎక్కువ ఆసక్తి కనబరిచారని, నాగార్జునుడు తర్కశాస్త్ర పితామహుడనవచ్చునని ''ఆంధ్రుల చరిత్ర''లో అభిప్రాయపడ్డారు డా॥ బి.ఎస్.ఎల్. హనుమంతరావు. నాగార్జునుడు ''రత్నావళి''లో దేశ పరిపాలనకు సంబంధించిన అనేక విషయాల్ని చర్చించాడు. అంతేకాదు దానిలో నాగార్జునుడు శ్రేయోరాజ్య సిద్ధాంతాన్ని ఊహించాడని ఆయన అభిప్రాయపడ్డారు (Nagarajuna conceives a state just on the lines of Welfare State ''రెలిజియన్ ఇన్ ఆంధ్ర'' పే. 107). నిజానికి నాగార్జునుడి ''సుహృల్లేక'', ''రత్నావళి''ని కౌటిల్యుడి ''అర్థశాస్త్రం'', ధర్మశాస్త్ర గ్రంథాల్ని తులనాత్మకంగా అధ్యయనం చేస్తే నాగార్జునుడెంత ఉదార మానవతావాదో, శ్రేయోరాజ్య వాదో, కౌటిల్యుడు, మనువు లాంటి ధర్మశాస్త్రకారులు ఎంతటి ప్రగతి నిరోధకులో, ప్రజా వ్యతిరేక ధోరణి గలవారో స్పష్టమవుతుంది.

చివరగా బౌద్ధం ఆంధ్రలో ఎందుకు క్షీణించిందో చర్చిస్తూ ప్రధాన కారణంగా బ్రాహ్మణ మతోద్ధరణను పేర్కొంటారు బి.ఎస్.ఎల్. బ్రాహ్మణ మతోద్ధరణతోపాటు దేశంలో సంభవించిన ఆర్థిక పరిణామాలుకూడా చాలానరకు కారణంగా పేర్కొనవచ్చునంటారు. అప్పటివరకు బౌద్ధాన్ని ఆదరించిన వైశ్యులు, చేతి పనులవారు, ఆర్థిక పరిణామాలవల్ల బాగా చితికిపోయారు. అందువల్ల బౌద్ధానికి ఆర్థికంగా అండగా ఉన్నవర్గాలు బలహీన పడటంతో బౌద్ధానికి ఆదరణ తగ్గింది. దానితోపాటు బౌద్ధంలో ఆంతరంగికంగా సంభవించిన మార్పులు కూడ బౌద్ధం క్షీణించటానికి, హిందూమతం పైచేయి కావడానికి దోహదం చేశాయి. ఇక్ష్వాకుల తర్వాత శ్రీపర్వత ప్రాంతంలో రాజ్యపాలన చేసిన పల్లవులు బౌద్ధానికి బద్ధ శత్రువులుగా పరిణమించారు. త్రిలోచన పల్లవుడు బౌద్ధ, జైన మతాల విధ్వంసకుడిగా, వైదికమత పరిరక్షకుడిగా చరిత్రకారులు భావిస్తున్నారు. త్రిలోచన పల్లవుడు ధాన్యకటకాన్ని (అమరావతి) రాజధానిగా చేసుకొని ఉత్తర భారతంలోని అనేక బ్రాహ్మణ కుటుంబాల వారిని తన రాజ్యంలో స్థిరపడవలసిందిగా కోరాడు. పల్లవ రాజుల్లో త్రిలోచనుడు, సింహవర్మ నాగార్జునకొండ, ధాన్యకటకాల్లో బౌద్ధానికి చాలా నష్టం కలిగించారు. అదే సమయంలో హిందూమతంలో కూడా అనేక మార్పులు సంభవించాయి. హిందూమతంలో ఆస్తిక ధోరణి ప్రబలింది. దేవాలయం హిందూ మతానికి కేంద్రమయింది. బ్రాహ్మణ మతానికి బౌద్ధం ప్రధాన సమస్యగా పరిణమించిన ఈదశలో హిందూమత పరంగాకూడా కొన్ని పరిణామాలు అనివార్యమైనాయి. ఈ పరిణామాల్ని ''ప్రాచీన భారత మత సంప్రదాయం'' (భారతీయ సంస్కృతి - ఒక పరిశీలన, ప్రథమముద్రణ, 1993, పేజీలు 31-41) అనే వ్యాసంలో ప్రతిభావంతంగా చర్చించారు బి.ఎస్.ఎల్. అబ్రాహ్మణ మతమైన భాగవత మతంతో రాజీపడి, బౌద్ధాన్ని ప్రతిఘటించడానికి బ్రాహ్మణమత సంస్కరణోద్యమం ప్రారంభించారు. దానిలో భాగంగా అబ్రాహ్మణుడైన వాసుదేవుడు రచించిన ''గీత''ను బ్రాహ్మణ సంస్కర్తలు స్వీకరించారని చెబుతూ, ఒక ఆసక్తికరమయిన విషయాన్ని మన దృష్టికి తెచ్చారు - ''వాసుదేవుడు రచించిన 'గీత' మొదట్లో చాలా చిన్నగ్రంథం. అది అవైదికము - అబ్రాహ్మ

ణము, దాన్ని ఆర్య పూజారి వర్గం నిషేధించినట్లు సయితం తెలుస్తుంది'' (పే. 38) నేడు ''భగవద్గీత''ని పరమపవిత్ర గ్రంధంగా భావించేవారికి ఈ మాటలు ఆశ్చర్యకరంగా కనిపించ వచ్చు. కాని పూజారివర్గం చరిత్ర తెలిసినవారికి ఇది ఆశ్చర్యపడాల్సిన విషయం మాత్రం కాదు. చరిత్రలో తమకు వ్యతిరేకమైన వాటినికూడ అనుకూలంగా మార్చుకొని మనుగడ సాగించింది కాబట్టే పూజారివర్గం నేటికికూడా తమ ఆధిపత్యాన్ని ఏదోరూపంలో కొనసాగి స్తూనే ఉంది. ఈ సమయంలోనే వివిధశాఖలమధ్య విభేదాలు, వైషమ్యాలు పెరిగి బౌద్ధసం ఘాన్ని బలహీన పరిచాయి. తాంత్రిక, వజ్రయాన పద్ధతులు ప్రబలటంతో ప్రజల దృష్టిలో బౌద్ధానికి విలువ తగ్గింది. నైతికంగా నీరసించి ప్రజాదరణ కోల్పోయింది. అంతేకాకుండా బ్రాహ్మణ మతస్థులు, జైనులు బౌద్ధులపై సిద్ధాంతపరమైన దాడి ప్రారంభించారు. కుమారిల భట్టు, శంకరుడు బౌద్ధులపై దాడిచేయడంలో ప్రసిద్ధి చెందారు. కుమారిలభట్టు ''శ్లోక వార్తికం''లో శంకరుడు ''బ్రహ్మ సూత్ర భాష్యం''లో బుద్ధుడిపై దాడిచేశారు. ఆయన్ని ప్రజా వ్యతిరేకిగా చిత్రించారు. అదేవిధంగా అగ్ని, విష్ణు పురాణాలుకూడా బుద్ధుడ్ని నీచంగా చిత్రించాయి. మధ్యయుగంలోని ధర్మశాస్త్రాలు, ముఖ్యంగా ''స్మృత్యర్థసారం'' బౌద్ధుల్ని అస్పృశ్యుల్లో చేర్చింది. ''యాజ్ఞవల్క్యస్మృతి'' బౌద్ధుల్ని కలలో చూడటంకూడా అనర్థదా యకమని, అపవిత్రమని పేర్కొంది. ఈవిధంగా బౌద్ధంపై అనేక పద్ధతుల్లో దాడులు జరిగాయి అని, చివరగా మల్లికార్జున పండితరాధ్యుడి వీరశైవ ఉద్యమంవల్ల బౌద్ధం పూర్తిగా అంతరించిందని డా. బి.ఎస్.ఎల్. వెల్లడించారు. బహిరంగ వాదనల్లో బౌద్ధుల్ని ఏదోవిధంగా ఓడించి, వారిని శారీరకంగా హతమార్చడం మల్లికార్జున పండితారాధ్యుడి కాలంలో జరిగింది. దీనితో బౌద్ధం మరల కోలుకోలేపోయింది. ఈ విధంగా ఆంధ్రలో బౌద్ధం ఆవిర్భవించింది, గొప్ప ప్రజాఉద్యమంగా కొనసాగి, కొన్ని శతాబ్దాల తర్వాత దేశంలో సంభవించిన ఆర్థిక, రాజకీయ పరిణామాలు, బౌద్ధంలో ఆంతరంగిక మార్పులు, వైదిక మతాచార్యుల దాడులవల్ల పూర్తిగా క్షీణించిపోయింది. కనీసం చారిత్రక శిధిలాలుగయినా మిగిలిపోవాల్సిన బౌద్ధ స్థూపాలు, ఆరామాలు శైవాలయాలుగా రూపొందాయి. పంచారామాలుగా ప్రసిద్ధి చెందిన శైవాలయాలు బౌద్ధ స్థూపాలపైన నిర్మించబడ్డాయనే అభిప్రాయం చరిత్రకారులలో చాలా బలీయంగా ఉంది. ఈవిధంగా ''రెలిజియన్ ఇన్ ఆంధ్ర''లో డా॥ బి.ఎస్.ఎల్. ఆంధ్రదేశ మత పరిణామాలలో అంతర్భాగంగా బౌద్ధ ధర్మాన్ని చిత్రించారు.

ఆయన రచనల్లో, ''రెలిజియన్ ఇన్ ఆంధ్ర'' తర్వాత పేర్కొనాల్సిన మరొక గ్రంథం ''ఆంధ్రుల చరిత్ర''. 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన సందర్భంలో తొలిముద్రణ వెలువరిం చారు. ఆచార్య మామిడిపూడి వెంకట రంగయ్య, ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులుగార్ల ప్రోత్సాహంతో 1956లో రచించిన ఈ గ్రంధాన్ని తర్వాత కాలంలో వెలునడిన నూతన పరిశోధనా ఫలితాల వెలుగులో మరోసారి పాత భావాల్ని సమీక్ష చేసుకొని, సర్వ సమగ్రంగా 1983లో కొత్త గ్రంధంగా వెలువరించారు. ఇదికూడా పలువురి ప్రముఖుల ప్రశంసలు, పత్రికల అభిమానాన్ని సంపాదించింది.

చరిత్ర రచనలో కులమత తత్వాలకు ప్రాధాన్యత నివ్వకుండా, మానవతా వాద దృష్టితో చరిత్ర రచనకు అంకితమయిన చరిత్రకారుడు డా॥ బి.ఎస్.ఎల్. అనడానికి మరొక ఉదాహరణ ''ఆంధ్రుల చరిత్ర''. శాత వాహన యుగంనుండి కుతుబ్‌షాహీ యుగం వరకు జరిగిన రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక పరిణామాల్ని ఇందులో ఆయన ప్రతిభావంతంగా

చర్చించారు. చరిత్ర రచనలో సంకుచిత భావాలకు ప్రాముఖ్యమివ్వకుండ, సత్యాన్వేషణ దృష్టితో, విమర్శనాత్మక దృష్టితో ఆంధ్రుల చరిత్రను పరిశీలించారు అని చెప్పడానికి చక్కని ఉదాహరణ ''కాకతీయ యుగం - మత సాంఘిక పరిస్థితులు'' శీర్షికలో చర్చించిన విషయాలు. నేడు హిందూ మతోన్మాదులు, ముస్లింలు హిందూ దేవాలయాల్ని విధ్వంసం చేయడానికి ప్రధాన కారణంగా హిందూమత వ్యతిరేకత, ద్వేషమే కారణమని చిత్రిస్తూ, ప్రజాజీవనంలో ఒకరిపై ఒకరికి పరస్పరం అపోహలు ఏర్పడేట్టు చరిత్రను చిత్రిస్తున్నారు. ఇది చాలా ప్రమాదకరమైన ధోరణి. ఈ ధోరణి ఎంత పొరపాటో కాకతీయ యుగంలోని దేవాలయాల గూర్చి డా॥ బి.ఎస్.ఎల్. అన్నమాటలు చదివితే తెలుస్తుంది. ''ఆలయాలు బ్యాంకులుగా, నాటకశాలలుగా, ప్రదర్శన శాలలుగా, వర్తక శ్రేణులకు కార్యస్థానాలుగా ఉపకరించేవి. ఇన్ని విధాల ఐశ్వర్యవంతమైన ఆలయంచుట్టూ సామాజిక కార్యక్రమాలు అల్లుకొని వున్నందునే ముస్లింలు ఆలయాలపై దృష్టి కేంద్రీకరించారు. ఆలయ విధ్వంసంతో సామాజిక జీవితం విచ్ఛిన్నమై దేశాక్రమణ సులభం కాగలదని వారి ఉద్దేశమయి వుంటుంది'' (సే. 281). అంటే ముస్లింలు కేవలం మత వ్యతిరేకతతో హిందూ దేవాలయాల్ని పడగొట్టలేదని, ఆ విధ్వంసంవెనుక సామాజిక, ఆర్థిక, రాజకీయ కారణాలు ప్రధానపాత్ర వహిస్తున్నాయని గ్రహించగలం. క్రీ.శ. 12 శతాబ్దంనుండి ''శూద్ర'' కులాలు (రెడ్డి-వెలమ-కమ్మ-కాపు) ఆంధ్రదేశ రాజకీయ, సామాజిక జీవితాన్ని ప్రభావితం చేస్తున్నాయి. కాకతీయుల కాలంలో ఈ వ్యవసాయ కులాలమధ్య జరిగిన ఘర్షణలు ఆ రాజ్య పతనానికి దారితీశాయి. ఈ కులాలమధ్య వైషమ్యాలు ఆ రాజ్య విచ్ఛిత్తికి ఎలా దోహద పడ్డాయో ఇలా వివరించారు: ''రాజకీయంగా ప్రాముఖ్యం వహించిన రెడ్డి, వెలమ కులాలమధ్య అధికారానికై పోటీ ప్రారంభమయింది. ఈ వర్ణాలు కాకతీయుల పతనానంతరం కూడ పరస్పరం యుద్ధాల్లో మునిగి బహమనీ రాజ్య విస్తరణకు అవకాశం కల్పించడం శోచనీయం'' అని ఆయన వ్యాఖ్యానించడం ద్వారా కులతత్వం యుగయుగాలుగా దేశ సమైక్యతకు ఎంత ఆటంకంగా, అడ్డంకిగా తయారయిందో నిరూపించగలిగారు. ఆంధ్రదేశ చరిత్రలో ఇది ప్రత్యేకంగా అధ్యయనం చేయాల్సిన యుగం. ఈ యుగంలో కులం ఎటువంటి పాత్ర నిర్వహించిందో, అదేవిధమైన పాత్ర నేడు ఆంధ్రదేశంలోను, జాతీయ జీవన స్రవంతిలోను నిర్వహిస్తోంది. ఇప్పటికయినా ప్రగతిని కాంక్షించేవారు, దేశ సమైక్యతను ఆశించేవారు కళ్ళు తెరచి గతచరిత్రనుంచి గుణ పాఠాలు నేర్చుకోకపోతే మరోసారి దేశానికి అనర్థం తప్పదేమో!! ఇలా గత చరిత్రనుంచి విలువైన పాఠాలు నేర్చుకొని, సంకుచిత భావాలకు అతీతమైన మానవ సమాజం నిర్మించుకోవడానికి కావాల్సిన నైతిక శక్తిని డా॥ బి.ఎస్.ఎల్. హనుమంతరావు పరిశోధనలు, రచనలు అందిస్తాయనడంలో సందేహంలేదు. ★

---

**Almost every progress in science has been paid for by a sacrifice, for almost every new intellectual achievement previous positions and conceptions had to be given up. Thus, in a way, the increase of knowledge and insight diminishes continually the scientist's claim on 'understanding' nature**

**— Heisenberg**

# A Suitable Boy

- కోమల. వి

(గ్రంథకర్త విక్రమ్‌సేథ్ కవి, రచయిత, నవలా కారుడు. కలకత్తాలో జన్మించాడు. ఆక్స్‌ఫర్డ్, స్టాన్‌ఫర్డ్, నాన్‌జింగ్ యూనివర్సిటీలలో విద్యాభ్యాసం గావించాడు. చైనాలో రెండు సంవత్సరాలు జనాభా - ఆర్థిక విశ్లేషణ మీద పరిశోధన జరిపాడు. ఐదు పద్యకావ్యాలు ప్రచురించాడు. సింకియాంగ్, టిబెట్‌లో తన ప్రయాణ అనుభవాలు గ్రంధీకరించాడు. 'ది గోల్డెన్ గేట్' అనే నవలను పద్యరూపంలో రచించి చదువరులకు మిక్కిలిగా పరిచయమయ్యాడు. A Suitable Boy విక్రమ్‌సేథ్ వ్రాసిన ఆధునిక నవల. దీని ద్వారా రాసి వాసి గడించాడు. ప్రస్తుతానికి A Suitbale Girl వ్రాయాలనే ఆలోచనను పక్కకు నెట్టాడు!)

విక్రమ్‌సేథ్ రచించిన 'అ సూటబుల్ బోయ్' (A Suitbale Boy) చాలా సుదీర్ఘమైన నవల. ఇతివృత్తం, భాష, శైలి ఎంతో చక్కగా ఉండి చదువరులను ఆకట్టు కుంటుంది. ఇందులోని ఏ భాగం విసుగు పుట్టించదు. దాటవేసి తరువాత భాగానికి త్వరగా పోవాలని అనిపించదు. కొన్ని కొన్ని వాక్యాలు వెనుదిరిగి మరల చదవాలనిపిస్తుంది. ప్రతి మాట చదివి ఆకళింపు చేసుకుంటేనే తృప్తి కలుగుతుంది. ఒక భారతీయునికి ఇంగ్లీషు భాషమీద ఇంత పట్టు ఉండటం అబ్బురంగా ఉంటుంది. ముద్రణ బాగుండటం, చక్కని పేపరు వాడటం వలన కంటికి ఇంపుగా ఉంటుంది చదివినంత సేపు. ముందే నవలా కారుని గురించి, నవల గురించి దిన పత్రికలలో విస్తృతంగా ప్రచురించారు. రచయితకు భారీగా పారితోషికం అందినట్లు, లక్షలప్రతులు అమ్ముడు పోయినట్లు పత్రికా ముఖంగా తెలుసుకున్నప్పటి నుండి నవల చదవాలనే కుతూహలం కలిగింది. చదివాక ఈ నవల గురించి, రచయిత గురించి చదివినవి వాస్తవాలని తెలుసుకుంటాం.

A Suitbale Boy చదవటంలో మనం చిన్న ఇబ్బందులు ఎదుర్కొంటాం. వాల్యూం పెద్దదవటం మూలాన పడుకొని విశ్రాంతిగా చదవుదాం అంటే వీలుపడదు. ఎంత సేపు చదివినా పరీక్షలకు చదివే విద్యార్థిలా నిటారుగా కూర్చొని చదవవలసిందే. పేపరు సున్నితమైంది గనుక పేజీలు తిప్పేటప్పుడు జాగ్రత్త వహించవలసి ఉంటుంది.

ఈ నవలలో ఎంతో మంది వ్యక్తులు తారసిల్లుతారు. వారందరి పేర్లు సందర్భాను సారంగా గుర్తు పెట్టుకోవటం కొంత మేర చదివేదాక కష్టంగా ఉంటుంది. పోనుపోను ఆ చిక్కునధిగమిస్తాం. ముందేమవుతుంది అనే ఆతురతతో చదువుతాం. A Suitable Boy చదవదగ్గ పుస్తకం. ఇది అన్ని కాలాలకు వర్తిస్తుంది. మధ్య మధ్య కీర్తిగడించిన కవుల కవిత్వంతో, గజళ్ళతో ఆసక్తికరంగా నడుస్తుంది నవల.

'అ సూటబుల్ బోయ్' (A Suitable Boy) నేటి మన సమాజ జీవితానికి అద్దం పట్టినట్లున్నది. ఈ అసాధారణమైన నవలలో కథ లతకు ఆమె తల్లి రూపామెహరా తగిన వరుణ్ణి వెతకటం గురించి ఐనా, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారత దేశపు స్థితిగతులను ఎత్తిచూపిస్తుంది. దేశంలోని కరువుకాటకాలు, జమీందారుల ఆస్తులు తరిగి, కరిగి పోవటం,

ఆర్టిస్టులు, డబ్బున్న వారిని రంజింప చేసే వారి పరిస్థితుల్లో మార్పు, రాజకీయ మార్పులు, ఎన్నికలు ఇలా అనేక విషయాలు ఈ నవలలో చర్చకు వస్తాయి.

నవలలో కథ అంతా విస్తృతమైన నాలుగు కుటుంబాల చుట్టూ పెనవేసుకుని ఉంటుంది. మెహరాలు, కపూర్లు, ఛటర్జీలు, ఖాన్‌లు - ఈ నాలుగు కుటుంబాల జీవిత సరళి, మార్పులు చేర్పులు, వారి ఆర్థిక, సామాజిక, రాజకీయ స్తోమత వారి మంచితనం, వారి వారి ఆవేశ, కావేశాలు, వారి మధ్య స్నేహ - సౌభ్రాతృత్వం ఈ నవలలోని ఇతివృత్తంగా ఉంటుంది. ముచ్చటగొలిపే సభ్యత, భయాన్ని రేకెత్తించే హింస, ప్రేమ వ్యవహారాలు, ఇష్టాలు, అయిష్టాలు, హాస్యం, విచారం ఒకటేమిటి, మానవ నైజాన్ని బహు కోణాల్లో ఈ నవల చూపిస్తుంది.

మహేష్‌కపూర్ పూర్వ ప్రదేశ్ కాంగ్రెసు ప్రభుత్వంలో రెవిన్యూ మంత్రి. నివాసం బ్రహ్మపూర్. ఆయన మితభాషి, కోపిష్టికూడా. పండిట్ నెహ్రూకి సన్నిహితుడు. ప్రజల గౌరవాన్ని చూరగొన్న పెద్దమనిషి. మంచి స్నేహ పాత్రుడు. బైతర్ నవాబ్ ఖాన్ గారి కుటుంబంతో వెనుకటి నుండి స్నేహ సంబంధాలు గలవాడు. జమిందారీ ఆస్తులు రద్దు చేయాలని అసెంబ్లీలో బిల్లు పెట్టి నెగ్గించినవాడు. అది ఎలా అమలు పరచాలా అని నిరంతరం ఆలోచన చేసే వాడాయన. ఈ బిల్లువల్ల తన ప్రాణస్నేహితునికి నష్టం వాటిల్లుతుందనే బాధ మనసును కెలికినా ప్రజలమంచి కోసం అది అమలు కావాలని కోరుకున్నాడు. భార్య శ్రీమతి కపూర్ ఏ విషయంలోనైనా సలహా ఇవ్వబోయినా వినే ఓపికగూడా ఉండదు ఆయనకు. ఆమె చనిపోయిన తరువాత అప్పుడప్పుడు అనుకొనే వాడు ఆమె మాటల్లోగూడా కొంత మంచి లేక పోలేదని. తన పార్టీవారి ప్రవర్తన, తీరునచ్చక ఒక సందర్భంలో రెవిన్యూ మంత్రిగా రాజీనామా చేసినా, ఎన్నికల సమయానికి, స్నేహితుల, అనుభవజ్ఞుల సలహా మీద కాంగ్రెసు టిక్కెట్టుతో నిలబడి ఎన్నికల్లో ఓటమి చవిచూస్తాడు. ఐనా తన పార్టీకి, తన ప్రజలకు సేవ చేయాలనే పట్టుదల చూపిస్తాడు.

శ్రీమతి మహేష్‌కపూర్ సాధ్వి, భక్తిపరాయణురాలు. పతిసేవ, పిల్లల పెంపకం, తమ ఇల్లైన ప్రేమనివాస్‌ను అందమైన నందనవనంగా తీర్చిదిద్దటం, పలురకాల పూల మొక్కల పెంపకం, అతిథి సత్కారం ఇవన్నీ కలపోసి చూస్తే శ్రీమతి కపూర్ అవుతుంది. తన చిన్న కొడుకు మాన్ చేసిన ఒక తప్పుకు తట్టుకోలేక అకస్మాత్తుగా మరణిస్తుంది. బ్రహ్మపూర్ అంతా ఆమెకు నివాళులర్పిస్తుంది.

మహేష్ కపూర్ పెద్ద కుమారుడు ప్రాణ్ కపూర్ ఆంగ్లంలో డాక్టరేట్ పట్టాపుచ్చుకొని బ్రహ్మపూర్ యూనివర్సిటీలో ఆంగ్ల భాషబోధిస్తూ ఉన్నాడు. మనిషి నల్లగా పిలగా ఉండి ఆస్తమా వ్యాధి వల్ల బలహీనంగా ఉంటాడు. తన వృత్తిపట్ల శ్రద్ధ, గౌరవం గలవాడు. నెమ్మదస్తుడు. సహృదయుడు. మెహరా కుటుంబంలోని సవితాతో ప్రాణ్ వివాహం జరుగుంతుంది. వారిది అనకూల మైన దాంపత్యం. వారి సంతానం చిన్నారి ఉమ.

మహేష్ కపూర్ రెండవ కుమారుడు మాన్ కపూర్ అందగాడు, మాటకారి, విలాస వంతుడు, స్నేహశీలి. కొన్ని కొన్ని విషయాలలో నిలకడలేని వాడనిపిస్తాడు. తండ్రి బలవంతంతో బెనారస్‌లో బట్టల వ్యాపారం ప్రారంభిస్తాడు. కాని దాని పట్ల కించిత్తయినా ఇష్టం లేక పోవటంతో మానేస్తాడు. బెనారస్ నివాసితో అతనికి పెండ్లి నిశ్చయం జరుగుతుంది గాని చివరకు పెండ్లి జరగదు. ఆడపిల్లల స్నేహాలు, వేశ్యావృత్తిలో ఉన్న సయీదా బాయిపై మోహం, అతని లెక్క లేని తనం తండ్రికి కోపకారణం అవుతుంది. ఎన్నికల ప్రచారానికి వెళ్ళినప్పుడు మాన్‌ను పల్లె ప్రజలు గౌరవించటం, అతన్ని అందరూ ఇష్టపడటం చూచి

తండ్రి మహేష్ కపూర్ కొడుకు పట్ల తన అభిప్రాయం కొంత మార్చుకుంటాడు.

సయీదా బాయి ఇంటిలో అనుకోని విధంగా మాన్ తన ప్రాణ స్నేహితుడు ఫిరోజ్ ఖాన్‌ను చూచి అపార్థం చేసుకొని అతన్ని అనాలోచితంగా కత్తితో పొడిచి తీవ్రంగా గాయపరుస్తాడు. జైలు పాలయి, అదే స్నేహితుని దయవల్ల శిక్షను తప్పించు కుంటాడు. ఇప్పటి కుర్రకారులో కనిపించే దూకుడు స్వభావానికి మాన్ ప్రతీకగా ఉంటాడు.

మహేష్ కపూర్ కూతురు వీణ శాంత స్వభావురాలు. ఆమె భర్త కేదార్‌నాథ్ టండన్ చెప్పుల వ్యాపారి. పాకిస్తాన్, ఇండియా విభజనలో ఆస్తిపాస్తులు కోల్పోయి కేదార్‌నాథ్ కుటుంబం ప్రాణాలలో బయటపడుతుంది. ముసలి తల్లి మిసెస్ టండన్, భార్య వీణ, కుమారుడు భాస్కర్‌తో బ్రహ్మపూర్ లోని మిశ్రిమండిలో నివసిస్తాడు కేదార్‌నాథ్. భాస్కర్ అతిపిన్న వయసులోనే గణితంలో అసాధారణ ప్రజ్ఞకనబరుస్తాడు. భాస్కర్ పూల్‌మేలా (ఉత్సవం)లో తొక్కిసలాటలో గాయపడితే, ఎన్నో శ్రమల కోర్చి వీణ, కేదార్‌నాథ్ అతన్ని బతికించుకుంటారు. వీణ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురి అయి బయటపడటానికి శ్రమిస్తుంటుంది. భర్తకు సహాయంగా ఉండాలని వీణ ప్రయత్నిస్తుంది. అత్తగారి అభిరుచుల కనుగుణంగా పోతుంది. సంగీతం ఆమెకు ప్రీతి పాత్రమైన విషయం. వీణ తల్లిదండ్రుల పట్ల, సోదరుల పట్ల ఎంతో ప్రేమగా వ్యవహరిస్తుంది.

శ్రీమతి రూపా మెహరా, భర్త రఘువీర్ మెహరా మరణించటం వల్ల కుటుంబానికి అన్ని విషయాలలో పెద్దరికం వహిస్తుంది. మనిషి పొందికగా, పద్ధతిగా ఉండటం ఆమె అలవాటు. వీలున్నప్పుడల్లా ప్రయాణాలు చేయటం. బంధువులకూ, స్నేహితులకూ ఉత్తరాలు వ్రాయటం ఆమె అలవాటు. ప్రతి విషయంలో భర్తను తలచుకొని కన్నీళ్ళు పెడుతుంది. అతనికి అలా యిష్టం, ఇలా యిష్టం అంటూనే ఉంటుంది. ఆడపిల్ల మగవారితో స్నేహాలు చేయడం, స్వేచ్ఛగా తిరగటం ఆమెకు నచ్చదు. చిన్న కూతురు లతకు తగిన వరుణ్ణి తేవటమే ఆమెధ్యేయంగా కనిపిస్తుంది. ఆమెలో ఇష్టాయిష్టాలు బలంగా పాతుకొని ఉంటాయి. కులాంతర వివాహాలు, ప్రేమ వివాహాలు ఆమె మెచ్చదు. ఆమె పెద్దకోడలు బెంగాలీ. కొడుకు తన ఇష్ట ప్రకారం పెళ్ళి చేసుకుంటాడు. వారితో సర్దుకుపోగలిగిందిగాని ఆ వివాహాన్ని మెచ్చలేదు. ఇష్టపడలేదు. తన పిల్లలు ప్రతిది తనకు చెప్పాలని, తన అభిప్రాయం తీసుకోవాలనీ కోరుకుంటుంది.

రూపామెహరా పెద్దకుమారుడు అరుణ్ మెహరా బెంటన్ ప్రైస్ కంపెనీలో ఆఫీసరు. అతనికి తన తెలివితేటలన్నా , హోదా అన్నా, సమర్థతన్నా గర్వం. ఎదుటివారిని తూలనాడగల సమర్థుడు, పెత్తనం చెలాయిస్తూ ఉంటాడు. తమ్ముడు వరుణ్ తెలివితేటల మీద ఇతనికి నమ్మకం ఉండదు. ఎప్పుడూ అతన్ని కోప్పడుతూ నీచంగా చూస్తాడు. తల్లి అభిమతానికి విరుద్ధంగా బెంగాలీ వనిత మీనాక్షీ ఛటర్జీని వివాహమాడతాడు. వారిరువురి సంతానం అపర్ణ. అపర్ణ అంటే రూపామెహరాకు ప్రాణం మనుమరాలికి కోడలు బుద్ధులు రాలేదని సంతోషిస్తుంది.

అరుణ్ తమ్ముడు వరుణ్ మెహరా కలకత్తాలో అరుణ్ దగ్గర యిష్టం లేక పోయినా ఉండి చదువు కుంటుంటాడు. అన్న నిరంకుశత్వానికి భయపడి చేతగాని వాడిలా ఉంటాడు. స్నేహితులతో చౌకబారు డ్రింకు త్రాగుతూ ఉంటాడు. వెన్నెముక లేనివాడిలా భయప డుతూ ఉంటాడు. పరాధీనంగా ఉండటం వలన అలా ఉన్నాడేమో అనిపిస్తుంది. అన్న చదవడనీ, గాలికి తిరుగుతాడనీ, దేనికీ పనికిరాడని వరుణ్‌ను ఎప్పుడూ సాధిస్తూనే ఉంటాడు. వరుణ్ అన్న చీదరింపుల మధ్య తానేమి చేయాలి అనేది గూడా నిర్ణయించుకోలేక

పోతాడు. కాని నవల అంతమయ్యేటప్పటికి వరుణ్, ఐ.ఏ.ఎస్. అనిపించుకుంటాడు. అతనికి తల్లి, చెల్లెళ్ళ సానుభూతి ఎప్పుడూ లభిస్తూ ఉంటుంది. రూపామెహరా స్నేహితురాలి కూతురు కల్పనను వరుణ్ వివాహ మాడతాడని మనకనిపిస్తుంది. రూపామెహరా ఆ విషయం మెచ్చదు.

రూపామెహరా పెద్ద కూతరు సవిత. నెమ్మదస్తురాలు, విషయ గ్రహణలోనూ, ఎవరితో ఎలా వ్యవహరించాలి అన్న విషయంలోనూ ఆమె చాలా తెలివి తేటలు కనబరుస్తుంది. ఆమె తన అన్న అరుణ్ ప్రవర్తనను ఖండిస్తూ ఉంటుంది. ఎదుర్కొంటుంది. లత వివాహ విషయంలో అరుణ్ తన అభిప్రాయాలు ఆమె మీద రుద్ద ప్రయత్నిస్తే సవిత లత తనను గురించి తానే నిర్ణయించుకోవాలని తీర్మానిస్తుంది. సవిత భర్త ప్రాణ్ అంటే ఎంతో అనురాగం చూపుతుంది. అతని అనారోగ్యం గురించి ఆతురత చెందుతుంది. అనవసర విషయాలలో కాలం వృధా పరచకుండా, అందరూ నిరుత్సాహ పరిచినా 'లా' చదవాలని నిర్ణయించుకుంటుంది. తల్లికి, చెల్లెలికి తగిన సలహాలిస్తూ అందరికీ తలలో నాలుకగా మసలుతుంది. ప్రేమించదగిన వ్యక్తిగా రాణిస్తుంది.

రూపామెహరా చిన్న కుమార్తె లత. ఆమెకు తగిన వరుణ్ణి వెతకటంలోనే నవల కథ నడచి నట్లుంటుంది. లత బ్రహ్మపూర్ యూనివర్సిటీలో ఆంగ్ల సాహిత్యం అధ్యయనం చేస్తుంది. అందమైంది, చురుకైంది. తల్లి అభిప్రాయాలతో ఏకీభవించక పోయినా, ఆమెను నొప్పించ కుండా ఉండటానికి ప్రయత్నిస్తుంది. అవసరమనుకుంటే ఎదురించగలదు. అన్న వరుణ్ అంటే సానుభూతి. అతనికి ధైర్యంగా ఎలా ఉండాలో చెపుతుంటుంది.

మాలతి అనే మెడికల్ విధ్యార్థినితో ఆమె స్నేహంగా ఉంటుంది. ఒక పెళ్ళి విషయంలో లత ఆమె సలహా పాటించలేదు గాని చాలా వరకు మాలతి లతకు పెద్ద దిక్కుగా సలహాలిస్తుంటుంది. లతకు కబీర్ అనే విద్యార్థితో పరిచయం ఏర్పడుతుంది. కబీర్ అందగాడు, మంచి క్రికెటర్. అతడంటే ఇష్టం ఉన్నా, తానున్న వాతవరణంలో మతాంతర వివాహాలు సాధ్యపడవనే భయంతో తన ఇష్టాన్ని చంపు కుంటుంది.

తన తల్లి ఇష్టపడిన హరీష్ ఖన్నాతో చివరికి పెండ్లి జరుగుతుంది. తల్లి బలవంతంతో హరీష్‌తో పెళ్ళిచూపులకు ఒప్పుకుంటుంది. ఇద్దరి మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు నడచి ఒకరి నొకరు అర్థం చేసుకుంటారు. హరీష్ ప్రాహా షూ కంపెనీలో పని చేస్తాడు. ఇంగ్లండులో చదివి వచ్చాడు. అరుణ్ మెహరా హరీష్ అంటే చిన్నచూపు చూస్తాడు. అతన్ని చేసుకుంటే తమ కుటుంబ గౌరవానికి భంగం అని లతకు నచ్చచెప్పబోతాడు ఉత్తరం ద్వారా. తన భార్య తమ్ముడు అమిత్ ఛటర్జీని చేసుకుంటే బాగుంటుందని భావిస్తాడు. లత కబీర్, అమిత్, హరీష్‌లలో తగిన భర్తగా హరీష్‌నే ఎంచుకుంటుంది. తానే నిర్ణయం తీసుకొని హరీష్‌ని చేసుకుంటుంది. మాలతి లతకు కబీర్ అంటే ఇష్టం అని ఎరిగున్నది కనుక అతన్ని చేసుకో మని సలహా యిచ్చినా లత తన నిర్ణయం తిరుగు లేనిదిగా భావిస్తుంది. అతనితో సుఖపడగలనని ఆశిస్తుంది.

ఈ నవలలో ప్రధాన ఘట్టం లతకు తగిన వరుణ్ణి వెతకటం ఐతే, ఈ నవలకు A Suitable Boy అనేది తగిన పేరే. లత వేర్వేరు సందర్భాలలో Centre of Attractionగా కనిపిస్తుంది. తాను ఇంగ్లీషు బోధనా వృత్తి చేపట్టాలనీ, పెళ్ళి తన కోరికకు అవరోధం కాదనీ నమ్ముతుంది. యువకుల సాంగత్యంలో తానెలా మసులుకోవాలో ఎరిగిన వ్యక్తి లత. తనకున్న శక్తి, యుక్తుల నుపయోగించి యూనివర్సిటీ నాటకోత్సవాలలో భాగంగా షేక్స్పియర్ నాటకం 'Twelfth Night' లో పాత్ర నటించి ఆడియన్స్‌ను ఆకట్టుకుంటుంది. లత లాంటి గుంభనగల స్త్రీలు

మనకు సమాజంలో తారసిల్లుతుంటారు. చదువు కుంటూ స్నేహితులతో కబుర్లు చెప్పు కుంటూ, మగపిల్లల్ని 'కేడ్' (Cadbury) అని Nick Names పెట్టుకుంటూ, పొయిట్రీ సొసైటీలో రకరకాల కవిత్వాలువింటూ, జోక్స్ చేసుకుంటూ గడుపుతున్న లత వివాహ బంధంలో ఇమిడి పోతుంది నవల చివర్లో.

లత పెండ్లి తొందర తల్లివల్లే జరిగింది. ఎప్పుడూ తగిన వాడిని చూసి లతకు పెండ్లి జరిపిస్తే బరువు తీరుతుందని ఆమె దాన్ని గురించే మాట్లాడి అన్వేషణ ప్రారంభిస్తుంది. లత కబీర్‌ను మనసారా ప్రేమించినా సాహసించదు. కారణం పిరికి తనం కాకపోవచ్చు. తల్లిని నొప్పించకుండా ఉండాలి. నిర్ణయం చేయడంలో లత ఏమీ తక్కువ బాధ పడలేదు. కొన్ని సందర్భాలలో దిక్కుతోచని స్థితిలో కొట్టుకు పోతుంది. అమిత్ గురించి ఆమె ఆట్టే ఆలోచించలే. స్నేహంగా ఊరు చూపటానికీ, కవిత్వం గురించి మాట్లాడటానికి మంచి నేస్తం, కాని వివాహ బంధంలో తనకు తగడనుకుంటుంది. ఆమె మొగ్గు కబీర్ వైపు ఉన్నా తల్లి వ్యతిరేకత, సమాజానికి ఎదురీదలేక అలా నిర్ణయించు కుంటుందేమో! హరీష్ తమ అంతస్తుకు తగడని అన్న నిరసించిన వేళ మెరపులా నిర్ణయం తీసుకుంటుంది అతన్ని భర్తగా చేసుకోవాలని. ఆమె నిర్ణయం సరైనదే అని భావించవచ్చు.

కలకత్తాలోనే జస్టిస్ ఛటర్జీ కుటుంబం ఒక వింత సమ్మేళనం. తల్లి పురాతన పద్ధతులు గలదైనా ఆమె మాట పిల్లలు అన్ని వేళలా లెక్క చేయరు. ఛటర్జీ కోర్టు వ్యవహారాలతో తీరుబాటు లేకుండా ఉంటాడు. పిల్లల స్వేచ్ఛ కడ్డువస్తున్నట్లు కనిపించడు. పెద్దకూతురు మీనాక్షి ఆకర్షణీయంగా ఉంటుంది. హొయలతో, కిలకిలా మని నవ్వుతూ ఎదుటివారిని ఆకర్షిస్తుంది. అలంకరించుకొని పార్టీలకు పోవడం, స్నేహితుల్ని కలవటం ఆమె నిత్యకృత్యం. సాయంత్రాలు ఇంటి నుండి బయటపడి అర్ధరాత్రి దాక పార్టీలనీ, డాన్సులనీ భర్తవెంట తిరగటం నాగరికత అను కుంటుంది. ఇంటిని చక్కబెట్టుకోటం, బిడ్డ అపర్ణ ఆలనా, పాలనా యివేవీ ఆమెకు ముఖ్యంగా అని పించవు. Extra Marital Relationship ఆమె ఒక hobbyగా తీసుకుంటుంది. భర్త స్నేహితునితో అప్పుడప్పుడూ 'గడుపుతుంటుంది. అతడు భయపడుతున్నా బలవంతం చేసి, శాసిస్తుంది. కలకత్తా తప్ప మిగతా స్థలాలు నచ్చవు ఆమెకు. High Society Ladyగా పేరు తెచ్చుకోవాలని ఆమె తపన. అత్తగారైనా, మరెవరైనా ఆమె అవసరమనుకుంటే ఎదురించ గలదు. ఇష్టం అయితే వారిపట్ల తేనె లొలికేటట్లు మాట్లాడి ఆశ్చర్య పరచగలదు. ఇల్లు, సంసారం పట్టకుండా జీవితం హాయిగా అనుభవించటం ఆమె నిత్యకృత్యం.

మీనాక్షి తన ఆడబడుచు లతను తన తమ్ముడు అమిత్ కిచ్చి విహహం జరపాలని తన చెల్లెలు కకోలీతో కలిసి ప్లాను వేస్తుంది. కాని లత దాన్ని ఫలించనీయ లేదు. ఏ విషయాన్నీ Seriousగా తీసుకోటం మీనాక్షి స్వభావం కాదు. ఎదుటి వారు చేస్తున్నది ఇష్టం లేదనుకుంటే వెంటనే వంట్లో బాగోలేదని, తలనొప్పి అని వంకలు పెడుతుంది. భర్త అరుణ్ ఆమె అన్నదంతా వేదంగా నమ్ముతాడు.

మీనాక్షి సాధారణ విలువలు కూడా విస్మరించి ప్రవర్తించగలదు. రూపామెహరా తన భర్త యూనివర్సిటీల్లో సంపాదించిన బంగారు పతాకాలను ఎంతో విలువగా భావించుతుంది. అలాంటి ఒక పతకాన్ని అమ్మి బంగారు నగలు చేయించు కొని, అవి పెట్టుకుని అందరికీ ప్రదర్శిస్తుంది. అరుణ్ గూడా అలా ఆమె చేసి నందుకు ఏమీ అనడు. తల్లికి ఆ విషయం అతి సాధారణమైందిగా వ్రాస్తాడు. రెండవ పతకం అరుణ్ ఇంటినుండే దొంగలు దోచుకుం టారు. రూపామెహరా ఎంతో బాధ పడుతుంది. కోడలి అ జాగ్రత్త చూచి 'ఏం మనిషి'? అనుకుంటుంది. డబ్బూ, దర్పం ఉన్న కొన్ని కుటుంబాలలో మీనాక్షి వంటి స్త్రీలు

తరుచు మనకెదురవుతుంటారు. స్వార్థం తప్ప పరమార్థం ఎరగరేమో కొందరనిపిస్తుంది మీనాక్షిని ఉదాహరణగా తీసుకునప్పుడు.

ఛటర్జీ పెద్ద కొడుకు అమిత్ చదువు కున్నవాడు. కవిత్వం రాయటమే ఊపిరిగా అనుకుంటాడు. రాయటమే కాకుండా ఇంట్లోనూ, స్నేహితుల మధ్య కవితా గానం చేస్తుంటాడు. తండ్రి అడిగినా ఇంటి బాధ్యత, వ్యాపార బాధ్యతలు తన స్వభావానికి పడవని చెప్పేస్తాడు. పైగా తన తమ్ముడు అలాంటివి నిర్వహించ గలడేమోగాని తనను బలవంత పెట్టవద్దంటాడు. తండ్రితో అంత చనువుగా మాట్లాడి బాధ్యతలు తప్పించు కోటం ఛటర్జీ కటుంబంలోని విశేషం.

అమిత్ పెద్ద తమ్ముడు దీపాంకర్. అతనికి జీవితాన్ని ఒక వేదాంత ధోరణిలో చూడటం ఇష్టం. అతడు ఏమనుకుంటున్నాడో, ఏమి చేద్దామనుకుంటున్నాడో అతనికే తెలియదు. ఒక రోజు ఉద్యోగం చేస్తానంటాడు. మరో రోజు తనకు అలాటిది సరిపడదంటాడు. అన్న మాదిరిగానే తానూ కుటుంబ వ్యవహారాల్లో కలుగ చేసుకోనంటాడు. బాబాలు, వేదాంతుల చుట్టూ తిరగటం, వారిని ఎవో ఏవో ప్రశ్నలడగటం అతనికి యిష్టం. ఆ దృష్టితోనే బ్రహ్మపూర్ లో జరిగే ఫూల్ మేలా చూడాలని వెళతాడు. రకరకాల బాబాలను చూస్తాడు. వారితో కొంత కాలం గడుపుతాడు. అక్కడ తొక్కిసలాటలో జనం చనిపోవటం, గాయప డటం చూస్తాడు. అదంతా వేదాంతధోరణిలో చూస్తాడు. ఏదో అయోమయంలో ఉంటుం టాడు. అమీత్ తో కలసి సోదరి కకోలీని అటలు పట్టిస్తుంటాడు.

కకోలి చటర్జీ రెండవ కుమార్తె. ఆమె అంటే తండ్రికిష్టం. ఆమె స్వేచ్ఛగా తిరుగుతూ, పాటలు పాడుతూ ఇష్టమైన వారితో స్నేహాలు చేస్తూ , వదులుతూ ఉంటుంది. కథా కాలానికి హాన్స్ అనే జర్మనీ డిప్లొమాట్ తో ప్రేమాయణం నడిపిస్తుంటుంది. ఇద్దరూ కలిసి పియానో వాయిస్తూ పాడుతూ ఉంటారు. అతన్ని వివాహ మాడతానంటుంది. మెలకువగా ఉన్న కాలంలో ఎక్కువ భాగం ఫోనులో మాట్లాడటం. కారులో తిరగటం చేస్తుంటుంది. ఆమె చేతికి ఫోను అందినా, తండ్రినడిగి కారు తీసుకున్నా అవి రెండూ ఆ రోజుకు మిగతావారికి వాడ సాధ్యపడవని రుజువు చేస్తుంది. అక్కలాగే కకోలీ కూడా అమిత్ ని లతను వివాహమాడ మని ప్రోత్సహిస్తుంది. చదివే వారికి వారెందుకిలా చేస్తారో బోధపడదు. మీనాక్షి, కకోలీ కలకత్తాను మించి నాగరిక ప్రపంచం లేదనీ, బెంగాలీలు తప్ప మిగతా వారంత నాగరికులు కాదనీ, కలకత్తాలో తప్ప తామెక్కడా ఒక రోజు గూడా ప్రశాంతంగా గడపలేమనీ అనుకుంటారు. విచ్చలవిడిగా ఉంటారు. మాట్లాడుతారు. వారి సంభాషణ, ప్రవర్తన రూపామెహరాకు atrociousగా అనిపిస్తుంది. అందుకే లతను అమిత్ ను చేసుకోమని మీనాక్షి, కకోలి సూచించినప్పుడు ఆ కుటుంబంతో మరో సంబంధమా అని ఆమె నిరసిస్తుంది.

తపన్ ఛటర్జీ ఛటర్జీ చిన్న కుమారుడు. బోర్డింగ్ స్కూల్లో ఉండి చదువుతుంటే వయసులో పెద్ద కుర్రాళ్ళు అతని మెతకనాధారం చేసుకుని బాధించేవారు. Sexual Activityకి లొంగమని బాధించేవారు. అది ఇంట్లో చెప్పుకో లేక, బాధలు పడలేక సతమత మవుతున్న తరుణంలో దీపాంకర్ అసలు విషయమేమిటని రహస్యంగా అడిగి తెలుసుకొని నిర్ఘాంతపో తాడు. ఆమిత్ సహాయంతో తపన్‌ను కలకత్తాలో స్కూల్లోనే చేర్పిస్తాడు. బోర్డింగ్ స్కూళ్ళలో అనూహ్యమైన సంఘటనలు జరుగుతుంటాయి. మెత్తగా ఉన్న పిల్లల్ని పెద్దవాళ్ళు, భయపెట్టి లొంగతీసుకుంటారన్నది తపన్ స్కూలు ఉదాహరణగా చెప్పుకో వచ్చు.

ఛటర్జీ కుటుంబంలో మరో చెప్పుకోదగ్గ జీవం కడిల్స్ ( కుక్క ). అది ఎప్పుడు ఎవరి

మీద విరుచుకు పడుతుందో, ఎప్పుడు ప్రేమ చూపుతుందో చెప్పటం కష్టం. ఆ యింట్లో ఎప్పుడూ ఏవో పార్టీలు జరుగుతుంటాయి. అతిథుల మీద దాడి చేసిన సందర్భాలుండటం వలన పార్టీలప్పుడు కడిల్స్‌ని దూరంగా ఉంచటం, కట్టేయటం చేయవలసి వస్తుంది. ఆ కుటుంబ సభ్యుల సంభాషణలో కడిల్స్ ఎన్నో సార్లు దొర్లటం వింటాం. అందుమూలంగా దాని ప్రస్తావన తేవలసి వస్తుంది.

బైతర్ నవాబు ఖాన్ (నవాబ్ సాహిబ్) మహేష్ కపూర్ మంచి స్నేహితులు. నవాబ్ సాహిబ్ అనే ఆయన్ను అందరూ అంటారు. మంచి వ్యక్తి, సాహితీ వేత్త, మంచి స్నేహితుడు. అందరూ గౌరవించదగిన వ్యక్తి. జమీందారీ ఆస్తులు తరిగిపోతున్న తరుణం అది. ఐనా నవాబ్ సాహిబ్ గుంభనగా ఖర్చులు వెళ్ళతీస్తూ ఉంటాడు. విలాసాలూ, భోగాలూ తగ్గించి ఎప్పుడూ తమ లైబ్రరీలో సాహిత్యారాధనలో గడుపుతుంటాడు. భార్య గతించింది. ఆమె జ్ఞాపకాలు నెమరు వేసుకున్నప్పుడు, వయసులో ఉన్నప్పుడు ఆమె అభిప్రాయాలను మన్నించలేదనీ, ఆమెకు తగినంత గౌరవాన్నీ ప్రేమను పంచి ఇవ్వలేదనీ మథన పడుతుంటాడు. పిల్లలన్నా, మనుమలన్నా ఎంతో ప్రేమాను రాగాలు గుండెలో నింపుకున్న వ్యక్తి నవాబ్. కొడుకులిద్దరూ తమ తమ జీవిత విధానాల్తో రాణిస్తున్నారని గర్వపడినా కూతురు జైనబ్ భర్తవల్ల, ఉండవలసి నంత సుఖంగా లేదని తెలిసి పరితపిస్తాడు. ఇద్దరు మనుమల్ని ప్రాణపదంగా చూచుకుంటాడు. వారితో ఉన్నంత సేపు తన బాధలను మరచి పోతాడు. తన స్నేహితుడు మహేష్ కపూర్ కొడుకు మాన్ తన కొడుకు ఫిరోజ్‌ను ప్రాణాపాయంగా గాయపరచాడన్న బాధతో శ్రీమతి మహేష్ కపూర్ చనిపోతే పలకరింపుకు వెళ్ళలేక పోతాడు. కాని అలా చేసి నందుకు తరువాత ఎంతో సిగ్గుపడతాడు. కోర్టులో మాన్‌కు అనుకూలంగానే సాక్ష్యం చెప్పి అతన్ని మరణ శిక్షనుండి తప్పించినప్పుడే అతనికి మనశ్శాంతి కలుగుతుంది. జమీందారీ రద్దు బిల్లుకు మహేష్ కపూర్ కారణమైనా, తను ఆస్తులు కోల్పోతానని తెలిసినా స్నేహితుని మీద కక్షకట్టని స్నేహశీలి నవాబు. హుందాగా, పెద్ద మనసుతో వ్యవహరిస్తాడు. వయసులో ఉన్నప్పుడు సయీదా బాయికి తన వల్ల పాప పుట్టటం వల్ల (తస్నీమ్) ఆమె బాధ్యత తనదిగా భావించి ప్రతినెలా కొంత పైకాన్ని ఆమె ఖర్చు నిమిత్తం పంపుతుంటాడు. ఆర్థికంగా బాధలున్నా తన బాధ్యతల్ని విస్మరించడు.

నవాబ్‌గారి కొడుకులు ఇంతియాజ్ ఖాన్, ఫిరోజ్ ఖాన్. ఇద్దరూ చక్కని రూపరులు. బారెడెత్తు యువకులు. ఇంతియాజ్ ఖాన్ డాక్టరు వృత్తి చేపట్టి, అతి మెలుకువగా వైద్యం చేస్తూ కీర్తి ప్రతిష్ఠలు సంపాదిస్తాడు. ఫిరోజ్ ఖాన్ న్యాయవాద వృత్తి చేపట్టి రాణిస్తాడు. జమీందారీ బిల్లు సందర్భంగా కోర్టులో అతని వాదన తండ్రినే ముగ్ధుణ్ణి చేస్తుంది. సయిదా బాయి కూతురైనా, చెల్లిలిగా వ్యవహరింప బడతున్న తస్నీమ్ అందానికి సమ్మోహితుడై ప్రేమలో పడతాడు. ఆమెను కలవటానికి వెళ్ళినప్పుడే మాన్ అతను సయిదాబాయి కొరకే వచ్చాడని భ్రమించి అనాలోచితంగా ఫిరోజ్‌ను ప్రాణాంతకంగా గాయపరుస్తాడు. ఐనా ప్రాణాపాయం తప్పాక మాన్‌ను ఇంటికి పిలిపించుకొని తనకేమీ అతని మీద కోపం లేదని చెపుతాడు. స్నేహితుణ్ణి శిక్ష నుండి ఎలా తప్పించగలనా అని ఒక న్యాయవాదిగా ఆలోచించి, తండ్రితో సంప్రదించి తానే తూలి కత్తి మీద పడినట్లు, మాన్ తనను గాయపరచనట్లు చెప్పి మాన్‌మీద శిక్ష ఎత్తి వేయిస్తాడు. ఈ సందర్భంగా ఫిరోజ్ ఎంతో ఉన్నతుడుగా కనిపిస్తాడు. మతకలహాల సందర్భంగా మాన్ తన ప్రాణాన్ని కాపాడటం ఫిరోజ్ ఎన్నటికీ మరవలేడు. అందువల్లనే అతన్ని ఎలా ఐనా కాపాడాలని తపన పడి, నెగ్గుతాడు. స్నేహం విలువ తెలిసిన వాడు ఫిరోజ్. ఆవేశాల్లో స్నేహాల విలువలు మరుస్తున్న ఈ రోజుల్లో ఫిరోజ్ ప్రవర్తన ముచ్చటగొలుపుతుంది. ఎంతో మంది యువకులకు ఆదర్శం కాగలవాడు ఫిరోజ్.

కుటుంబాలతో సంబంధం లేకుండా వ్యక్తులుగా మంచిగానో, చెడుగానో చెప్పుకో దగిన వారు కొందరున్నారు ఈ నవలలో.

హోం మినిస్టర్ అగర్‌వాల్ మహేష్ కపూర్‌కు వ్యతిరేకి. రాజకీయంగా ఎత్తులు, పై ఎత్తులు వేసి నిర్ణయాలు అమలు పరుస్తుంటాడు. ఫూల్ మేలా సందర్భంగా అతని నిర్ణయాలు కొందరి ప్రాణాలు తీస్తాయి. బైతర్ నవాబు వదిన గారు అసెంబ్లీలో తనను వ్యతిరేకిస్తుందని, నవాబు ఇంటి మీదకు పోలీసుల్ని పంపించి భీతావహుల్ని చేస్తాడు. ముఖ్యమంత్రి శర్మ సమయానికి అతనికి అడ్డుపడి సమస్యను అదుపు చేస్తాడు. శర్మ సెంట్రల్ గవర్నమెంటులో చేరితే, మహేష్ కపూర్ అడ్డులేకుంటే తానే ముఖ్యమంత్రి కావాలని వేచి చూస్తుంటాడు. తన కూతురు ప్రియాను ప్రాణప్రదంగా చూసుకుంటాడు. ఆమెను రోజు కొక్కసారైనా చూడనిదే అతనికి రోజు గడచినట్లు ఉండదు.

డా. కిషన్‌చంద్ సేఠ్ రూపామెహరా తండ్రి. వైద్యవృత్తిలో రాణించినవాడు. మాటల్లో కొరకరాని కొయ్యగా కనిపిస్తాడు. కాని ఉబ్బేస్తే తనంతటి వాడు లేడని దయాగుణం కనబరుస్తాడు. తనమాటను ఎవరూ వ్యతిరేకించ గూడదను కొంటాడు. వయసు మళ్ళిన తరువాత తన కూతురు వయసుగల పార్వతి అనే స్త్రీని పెండ్లాడి, ఆమె సలహాలకనుగుణంగా పోతూ ఉంటాడు. చాలా హడావిడి చేస్తుంటాడు ఎక్కడ ఉన్నా. ధూం, ధాం అంటూ లేస్తాడు ఎవరన్నా ఎదురు చెప్పబోతే.

ప్రొఫెసర్ దురాని బ్రహ్మపూర్ యూనివర్సిటీలో గణిత శాస్త్రజ్ఞుడు. ఎప్పుడూ గణిత లోకం తప్ప మరో స్పృహ ఉన్నట్లు అనిపించదు - భార్య మనస్థిమితం లేని రోగి. ఈయన్ను గణిత ప్రపంచంలో నుండి బయట పడవేయలేక తానే పిచ్చిదయిందేమో తెలియదు. కొడుకులు కబీర్, హాషిమ్ అటు తల్లినీ, యిటు తండ్రినీ జాగ్రత్తగా చూసుకుంటారు. దురాని కూతురు చనిపోతుంది. ఆబాధ, భార్య పరిస్థితి దురానీని కృంగ దీసి ఉండవచ్చు. తింటున్నా, త్రాగుతున్నా గణితం ఆయన బుర్రలో కదలాడుతుంటుంది.

ఒక్క సందర్భంలో మనముందు కొచ్చే వ్యక్తి మిస్టర్ సైగల్. రూపామెహరాకు బావ వరుసవాడు. తన కూతురు వయసున్న లత తన యింటికి ఒకపూట అతిధిగా వస్తే ఆమె వెంట బడుతాడు సెక్స్ పిచ్చివాడిలా. ఆమె తెలివిగా తప్పించు కుంటుంది. తన మోహానికి చిహ్నంగా ఆమెకు ఏవో వస్తువులు బహుమతిగా యిస్తాడు. లత అతనంటే అసహ్యించుకుం టుంది. కాని ఎవరితోనూ అతని ప్రవర్తనగురించి చెప్పదు. ఇతరులు నమ్మక పోవచ్చు. అలాంటి వికారమైన స్వభావం గల వారు చాలామంది ఉంటారు మనమధ్య. సైగల్ ఒక నమూనా మాత్రమే.

సోషలిస్టు రషీదుఖాన్ తన పల్లెల్లో ఎన్నో మార్పులు తేవాలని కలలు కంటాడు. ఏమి చేయాలో ఎలా చేయాలో తెలియని అయోమయంలో కొట్టుమిట్టాడుతుంటాడు. అన్న యాక్సిడెంటులో చనిపోతే ఒక్క బిడ్డకు తల్లైన వదినను పెద్దల బలవంతంతో వివాహమాడ తాడు. మరో బిడ్డకు తండ్రి అవుతాడు. యూనివర్సిటీలో విద్యార్థిగా ఉంటూ సోషలిజాన్ని ప్రచారం చేస్తాడు. తన ఆలోచనలు క్రమబద్ధీకరించు కోటం చేతగాక, పెద్దలకు కోప కారణం అయి దారీ తెన్నూ తెలియక చివరకు ఆత్మహత్య చేసుకుంటాడు. తామాశించింది ఎలా సవ్యంగా సాధించాలో తెలియక అగాథంలో మునిగి పోతున్న అనేకమంది యువకులు ఈ నాటి సమాజంలో పెడత్రోవన బడి జీవితాలు వ్యర్థం చేసుకోటం గమనిస్తూనే ఉన్నాం.

ఈ నవలలో ప్రస్తావనకు వచ్చిన అనేక విషయాలు నేటి భారత సమాజాన్ని ప్రతిబింబించి నట్లు ఉన్నాయి. రాజకీయాలలో మోసాలూ, కుట్రలూ, ఎత్తుకు పైఎత్తులు, ప్రత్యర్థులను

చిత్తుచేయాలనే ధోరణి అగర్‌వాల్ వంటి రాజకీయవేత్తల్లో చూస్తాం. మహేష్ కపూర్ రాజకీయాల్లో మర్యాదస్తుడు, పెద్ద మనిషి. తన పార్టీ ధోరణి నచ్చక పదవీత్యాగం చేస్తాడు. కొత్త పార్టీటికెట్ మీద పోటీ చేస్తాననుకొంటాడు, కాని హితుల, స్నేహితుల సలహా మీద కాం(గెసు తరఫునే ఎన్నికల్లో నిలబడతాడు. తనకు గట్టి నమ్మకమున్న చోట గాక కొత్త ప్రదేశంలో పోటీ చేస్తాడు. తనను తప్పక గెలిపిస్తామన్న ముస్లింలు తనకు వ్యతిరేకంగా చేస్తారు. మాన్ కపూర్ ఎన్నికల ప్రచారం సవ్యంగా నడుపుతున్న తరుణంలో ఒక ఆవేశానికి లోనై స్నేహితుడు ఫిరోజ్ ఖాన్‌ను గాయపరచగా పరిస్థితి మహేష్ కపూర్‌కు వ్యతిరేకంగా మారుతుంది. తనను సమర్థిస్తూ ప్రచారం చేసిన వాసిం ఖాన్ తనను ఓడించటానికి ఫిరోజ్ ఖాన్ మరణించినట్లు దొంగ పోస్టర్లు వేసి మహేష్ కపూర్‌ని ఓడిస్తాడు. వాసిం ఖాన్ మీద కేసు పెట్టమని పెద్దలు సలహాయిచ్చినా కపూర్ ఆ చర్య తీసుకోడు. ఓడినా తన ప్రజలకు తోడ్పడాలని నిర్ణయించుకుంటాడు కపూర్.

ఒకప్పుడు మాన్ కపూర్ తండ్రి మీద కోపగించి రషీద్‌ఖాన్‌తో కలిసి పల్లెటూళ్ళు తిరగుతాడు. పల్లె వాతావరణం, అక్కడి పెద్దల అభిప్రాయాలు, కుర్రకారు నడవడి, అభిప్రాయ భేదాలు, అక్కడి పేదరికం అంతా నవలాకారుడు బహుకోణాల్లో వర్ణిస్తాడు. ముఖ్యంగా కొన్ని ముస్లింకుటుంబాలు, వారి జీవిత విధానం, రాజకీయంగా, సామాజికంగా వారి అభిప్రాయాలు వ్యక్తం చేస్తాడు. మనం స్వయంగా ఆపల్లెలకు వెళ్ళి చూచినంత విశదంగా వ్రాస్తాడు. హిందూ ముస్లింల సామరస్యం చూస్తాం. వారి విరోధమూ చూస్తాం.

బ్రహ్మపూర్‌లో జరిగిన మతకల్లోలం ఈ నాటి మన మధ్య జరుగుతున్న మత కల్లోలాలకు ఏ మాత్రం తీసిపోదు. నవలలో దసరా పండుగప్పుడు రామ్‌లీల ఉత్సవం, పీర్ల పండగ ఊరేగింపు ఒకే సారి జరిగి అకస్మాత్తుగా హిందూ ముస్లిం పోరాటం జరుగుతుంది. నడిరోడ్డు మీద ఒకరి నొకరు నిర్దాక్షిణ్యంగా పొడిచి చంపు కుంటారు. ఇళ్ళు తగుల బెట్టు కుంటారు. అదే సందర్భంగా మాన్ కపూర్ తన ప్రాణానికి తెగించి ఫిరోజ్ ఖాన్ ప్రాణాన్ని కాపాడుతాడు. ఆ కృతజ్ఞతతోనే తదుపరి ఫిరోజ్ మాన్‌ను కాపాడుతాడు. వారివురి మధ్య ఎప్పటి వలె స్నేహ సౌరభం వెల్లి విరుస్తుంది.

తెల్లదొర తనం పోయి మన వారి పరిపాలనలో జరుగుతున్నవింతలూ, విశేషాలూ విస్తృత చర్చకు వస్తాయి ఈ నవలలో. మహేష్ కపూర్ జమీందారీ రద్దు బిల్లు ప్రవేశ పెట్టి నెగ్గుతాడు. అది అమలు జరగకుండా ఎలా కాపాడుకోవాలా అని రాజాలు, నవాబులు తాపత్రయ పడుతుంటారు. ఆ బిల్లు వల్ల ఎక్కువ నష్టపోయేది బైతర్ నవాబు. లౌణకడు, బెణకడు. మార్ రాజా క్రూరుడు, విలాసవంతుడు. మహేష్ కపూర్ మీద కక్ష కడతాడు. ఆయన పిల్లలకు నష్టం చేయాలని ప్రయత్నిస్తాడు - డబ్బున్న పొగరు బోతు అతను. అతని కొడుకు కూడా కాలేజీలో అహంతో ప్రవర్తిస్తాడు.

యూనివర్సిటీలు, వైస్ ఛాన్సలర్లు, ప్రొఫెసర్లు కూడా క్షుద్రరాజకీయాలకు నీతి బాహ్యమైన ప్రవర్తనకూ దూరం కాదనేది ఈ నవలలో చూస్తాం. డా. ప్రాణ్ కపూర్ రీడరు సెలక్షన్‌లో ప్రొ. మిశ్రా వైస్‌ఛాన్సలరూ కుమ్మక్కై ప్రాణ్ ఇంటర్వ్యూలో బాగా చేసినా, సమర్థుడైనా, అతణ్ణికాదని ముఖ్యమంత్రి మేనల్లుడు పనికిరాని వాడైనా సెలెక్ట్ చేయబోతారు. ఇంటర్వ్యూ బోర్డులోని బయటి మెంబర్లు అడ్డుపడి (అలాంటిది ఇప్పుడు జరగటం అరుదు). ప్రాణ్ కపూర్ సమర్థవంతుడని నిర్ణయిస్తారు. ఆశ్రిత పక్షపాతం, స్వార్థ ప్రయోజనాల దృష్ట్యా ఈనాడు ఇలాంటి అవకతవకలు సమాజంలో అన్ని రంగాలలో జరుగుతున్నాయి. బలం, పలుకుబడి గలవాడి బంధువు ఎంత పనికి మాలిన వాడైనా సమర్థవంతుడుగా, గొప్పవాడుగా చలామణి అవటం చూస్తున్నాం.

రాజాలు, జమీందార్లు కళా పోషణ పేరుతో వేశ్య వృత్తిని పోషించే వారు. సయీదాబాయి వేశ్య వృత్తి ఇతి వృత్తంగా ఈ పరిస్థితి వర్ణింప బడింది. వేశ్యకుకూడా మనసుంటుందని ఇక్కడ నవలా కారుడు చూపుతాడు. సయీదాబాయి కేవలం గాయని వృత్తి చేపట్టిన అందగత్తేగాక, మాన్ కపూర్‌కి శిక్ష పడుతుందంటే ఎంతో చిత్ర హింసకు గురవుతుంది. అతన్ని ఎలా ఐనా కాపాడాలని తాపత్రయ పడటం చూస్తాం.

తన బిడ్డను కారణాంతరాల వల్ల చెల్లెలుగా చెపుతూ ఆమె మీద చెడునీడ పడకూడదని ఆమె అహర్నిశలూ కృషి చేస్తుంది.

కొన్ని వృత్తులు ఇప్పటికీ తక్కువ స్థాయివిగా పరిగణిస్తుంది సమాజం. ఈ నవలలో చెప్పుల, బూట్ల తయారీ, చర్మ పరిశ్రమను కొంచెం హీనంగా పరిగణించి నట్లు నవలా కారుడు వ్రాస్తాడు. హరీష్ ఖన్నా ఇంగ్లండులో చదివి ఘూ కంపెనీలో పని చేస్తాడు. అతణ్ణి చెప్పులు కుట్టేవాడు అని అరుణ్ మెహరా (పెద్ద చదవులు చదివిన వాడే) ఈసడిస్తాడు. చెప్పులు కుట్టేవాళ్ళు ఉండే పరిసరాలూ, వారి ఆర్థిక స్థితి చాలా దయనీయంగా ఉంటుంది ఈ నవలలో.

చెక్‌వారు భారతీయుల పనిపట్ల చులకన భావం వ్యక్తం చేస్తారు. ప్రాహాపూర్‌లోని చెక్ కొలాబరేషన్‌లో నడుస్తున్న ఘూ కంపెనీలో ఉన్నతపదవులు నిర్వహిస్తున్న చెకోస్లావియా వారు భారతీయులు ఎక్కువ మాట్లాడుతారు, తక్కువ పని చేస్తారని ఈసడిస్తారు. చాలా మట్టుకు ఈ విమర్శ సరి అనిపిస్తుంది. మనం మాటల్లో చూపే చరుకు పనిలో చూపమేమో! మాటల్లో ఎక్కువ కాలాన్ని వృధా చేస్తాం.

ఈ నవలలో తక్కువగా ముచ్చటించింది సెక్స్ గురించి. సయీదాబాయి దగ్గరకూడా ఆ విషయం సూక్ష్మంగా చూపబడుతుంది. మిగతా విషయాలకున్న ప్రాధాన్యత సెక్స్‌కు ఈ బృహత్ నవలలో ఇవ్వలేదు. సయీదాబాయి, తస్నీమాబాయి తమ వద్దకు వచ్చే విటుల సెక్స్ వికారాల గురించి మాట్లాడినప్పుడు గూడా సూక్ష్మాతి సూక్ష్మంగా మాట్లాడి నవ్వుకుంటారే తప్ప వికారంగా రూపొందించరు. మీనాక్షి మెహరా తన భర్త స్నేహితుణ్ణి బలవంతంగా Sex Game లోకి దింపుతుంది. ఆ విషయం అతి తక్కువగా చెప్పబడుతుంది. సమాజ జీవితంలో అన్ని రంగాలను ఈ నవల స్పృశిస్తుంది.

(A Suitable Boy, రచన : విక్రమ్‌సేథ్; పేజీలు : **1349**, వెల : రూ. **500/-**,
ప్రచురణ : వైకింగ్, పెంగ్విన్ బుక్స్ ఇండియా (పి) లిమిటెడ్.)

---

**MORE EQUAL**

As Betrand Russell, a genuine socialist, writes in his The Practice and Theory of Bolshevism (1920), "Bolshevism is internally aristocratic and externally militant. The Communists in many ways resemble the British public school type. Most of them have better food than other people. In a thousand ways, the Communists have a life which is happier than that of the rest of the community." The point was more picturesquely made by George Orwell in his Animal Farm (1945) where we have the oft-quoted sentence "All animals are equal but some animals are more equal than others". Perhaps we have an instance of this phenomenon in some of the plump Bengali Marxists who hold political power.

సమీక్ష:

# ప్రేమించడం ఒక కళ

**Art of Loving**
**By ERICH FROMM**

– అన్నపరెడ్డి వెంకటేశ్వర రెడ్డి

ప్రేమ విచ్ఛిత్తికి అనేకమైన ప్రత్యేక రూపాలున్నాయి. ఇవి మనిషి అచేతనంగా పడేబాధలో కనిపిస్తాయి. మనోరోగ చికిత్సకులు, మామూలు జనం వీటిని నాడీరుగ్మతల క్రింద పరిగణిస్తున్నారు. మనకు తరచు కనిపించే రూపాలను క్లుప్తంగా ఈ దిగువ పొందుపరుస్తు న్నాము.

''ప్రేయసీ ప్రియుల''లో ఒకరుగాని, ఇద్దరుగాని తల్లి లేదా తండ్రి ఆకృతి (figure)కి బందీలై, ఒకనాటి బాల్యంలో తల్లి లేదా తండ్రిమీద ఉన్న భయద్వేషాలను, రాగవిరాగాలను ఆశా నిరాశలను ఇప్పటి వయస్క జీవితంలో ప్రేమింపబడిన వ్యక్తి మీదికి బదిలీ చేయడం న్యూరోటిక్ ప్రేమకి ప్రాథమిక లక్షణము. ఇందులో చిక్కుకుపోయిన వ్యక్తులు బాల్య నమూనానుంచి ఎప్పటికి బయట పడలేరు; ఇదే నమూనాను వయోజన ప్రేమానసరాలలో ప్రదర్శిస్తారు. ఇటువంటి సందర్భాలలో వ్యక్తివయస్సు ఎంతైన, ప్రేమపరంగా రెండు లేదా ఐదు లేదా పండ్రెండు సంవత్సరాల బాలుడుగానే మిగిలిపోతాడు. కాని ఇతర సాంఘిక సంబంధాలలో, తెలివితేటల్లో, వ్యాపారదక్షతలో శారీరక వయస్సుకు తగినట్లే (అప్పటి వయస్సు అనుభవానిక తగినట్లే) ప్రవర్తిస్తాడు. తీవ్రంగా చిక్కుకుపోయిన సందర్భాలలో మాత్రం ఈ ఉద్వేగిక అపరిపక్వత (emotional immaturity) వారి ఇతర సాంఘిక సంబంధాలను గూడా బలహీనం కావిస్తుంది; అంత తీవ్రంగా లేని సందర్భాలలో, ఘర్షణ సన్నిహిత వ్యక్తిగత సంబంధాలకే పరిమితమవుతుంది.

తల్లిని లేదా తండ్రిని కేంద్రంగా చేసుకొని వికసించిన మూర్తిమత్వాన్ని గురించి మనంలోగడ చేసిన చర్చను బట్టి చూస్తే, ఈరకమైన న్యూరోటిక్ ప్రేమబంధం, శైశవబద్ధరా గంతో తల్లికి అంటిపెట్టుకుపోయిన మగవారిలో ఎక్కువగ కానవస్తుంది. వీరు తల్లి స్తన్యాన్ని ఎన్నటికి వీడని మగవారు. వీరు, తామింక చిన్నపిల్లలమనే అనుకొంటారు. తల్లి రక్షణ, ప్రేమ వేడి, ఆపేక్ష మెప్పుకోళ్ళకోసం ఆక్రోశిస్తారు. వీరికి అవసరాలున్నాయని, వీరు తల్లిబిడ్డలమని, నిస్సహాయులనే కారణాన తప్ప మరొక విధంగా లభ్యంకాని ప్రేమను, నిర్నిబంధమైన తల్లి ప్రేమను కావాలంటారు. అటువంటి పురుషులు స్త్రీని వలపించచేసేట ప్పుడు, అతరవాత గూడ, ఆమెయెడ ప్రేమానురాగాలను ప్రదర్శించగలరు. కాని ఆ స్త్రీతో వారి సంబంధం ఇతరులతోవలెనే లోతుగా ఉండదు, బాధ్యతారహితంగా ఉంటుంది. వీరి లక్ష్యం ప్రేమించబడడమేగాని ప్రేమించడంకాదు. ఈరకం మగవానిలో మామూలుగ అహం కారం, అంతరంగ పటాటోపం ఉంటుంది. సరైన స్త్రీ దొరికితే భద్రత అనుభవిస్తారు! ప్రపంచ శిఖరాగ్రాన ఉన్నామని భావిస్తారు, ప్రేమాదరాలను ఎంతగానో ప్రదర్శిస్తారు. ఈ కారణాన వీరు తరచు భ్రమకారకులవుతున్నారు. కాని కొంతకాలం పిదప, ఆస్త్రీ వారికలలకు తగినట్లు ఎదగలేదని గ్రహించినప్పుడు ఘర్షణలు, కోపతాపాలు రాజుకొంటాయి. ఆస్త్రీ అతనిని ఎప్పుడూ మెచ్చుకోకపోయినా, ఆమె తనను ప్రేమించాలని, రక్షించాలని కోరినా,

కొన్ని విపరీత సందర్భాలలో ఇతరస్త్రీలతోడి అతని ప్రేమకలాపాలను ఆమె క్షమించకపోయినా, ఆస్త్రీలను మెచ్చుకోవడంలో అమె అలక్ష్యంచేసినా అతడు విపరీతంగా గాయపడతాడు, నిరాశచెందుతాడు. అతడు మామూలుగ ఈబాధను ''ఆమె తనను ప్రేమించడంలేదని, వట్టి స్వార్థపరురాలని, వట్టి కరోడా,'' అని నచ్చచెప్పుకోవడంతో సరిపెట్టుకొంటాడు. ప్రేమమూర్తి అయిన తల్లి తనగారాబు పట్టి యెడచూపించే అనురాగానికి ఏమాత్రం తక్కువగా ఉన్నా దానిని ప్రేమరాహిత్యానికి నిదర్శనంగా పరిగణిస్తాడు. ఈ మగవారు తమ అనురాగ ప్రవర్తనను, ఇతరులను తృప్తి పరచాలనే కోర్కెను, వాస్తవప్రేమతో కలగపులగం చేస్తారు. అందరూ తమను అన్యాయంగా చూస్తున్నారనే నిర్ణయాని కొస్తాడు. తామెంతో గొప్ప ప్రేమికులమని భావించి, ఆమె తమయెడ కృతఘ్నతను చూపిస్తున్నదని గోల పెడతారు.

తల్లి కేంద్రంగా పెరిగినటువంటి కొద్దిమంది వ్యక్తులు మాత్రమే తీవ్ర వ్యాకులత వాతపడకుండ తప్పించుకో గలుగుతారు. అతని తల్లి అతనిని అతిగారబంతో ''ప్రేమించి'' నట్లయితే (వినాశకరంగాని ఆధిపత్యాన్ని చెలాయించినప్పటికి), అదేరకం తల్లికోవకు చెందిన భార్య దొరికినట్లయితే, అతడు తనవిశిష్ట ప్రతిభావ్యుత్పత్తులను, మనోజ్ఞతను ప్రదర్శించి మన్ననలను పొందితే (కొందరు పేరుమోసిన రాజకీయవేత్తల విషయంలో ఇదే జరుగుతుంది) ఉన్నతస్థాయి పరిణతికి చేరకుండానే, సాంఘికార్థంలో అతడు ''బాగా ప్రవర్తించినట్లే లెక్క..'' కాని ఇంతకంటె తక్కువ అనుకూల పరిస్థితులలో కూడా ఇదే తరచు సంభవిస్తుంటుంది. అతని సాంఘిక జీవితం కాకపోయిన, అతని ప్రేమైకజీవతం తీవ్రనిరాశకు గురి అవుతుంది. ఇటువంటి వ్యక్తిని ఒంటరిగా వదలివేస్తే, ఘర్షణలు, తీవ్రవైకల్యాలు, అవసాదాలు. (depressions) ఎదురవుతాయి.

ఇంతకంటె ఇంక ఎక్కువ అనారోగ్యంగా ఉన్నప్పుడు తల్లిమీద కేంద్రీకరణ చాలాలోతుగ, అహేతుకంగ (గుడ్డిగ) ఉంటుంది. ఈ స్థాయిలో అతని వాంఛ, ప్రతీకాత్మకంగా చెప్పాలంటే, సురక్షితమైన తల్లివడిని చేరడమూకాదు, పాలిచ్చే స్తనాన్ని అందుకోవడముకాదు, కాని సర్వ గ్రాహకమైన - సర్వనాశకమైన - గర్భాశయాన్ని చేరాలని. గర్భాశయంనుంచి వెలుపలి ప్రపంచంలోకి పెరగడం ఆరోగ్యలక్షణమైతే, బయటి ప్రపంచంనుంచి గర్భాశయంలోకి ఆకర్షింపబడడం, అందులోకి తిరిగి లాగబడడం తీవ్రమానసిక అనారోగ్యము. గర్భాశయం లోకి తిరిగి ఆకర్షింపబడడమంటే జీవితంనుంచి దూరంగా తీసుకువెళ్ళడను. తల్లులు, తమ పిల్లలకు, ఈరకమైన వాతావరణంలో పెంచినట్లైతే, అటువంటి తల్లుల సంబంధంలో ఈరకమైన స్థిరీభవనం (Fixation) జరుగుతుంది. కొన్నిసార్లు ప్రేమ పేరుతో, మరి కొన్నిసార్లు విధిపేరుతో బిడ్డను, వయస్కుని, ఇంకా పెద్దవానిని తల్లులు తమ అదుపులోనే ఉంచుకొంటారు. అటువంటి సంతానం తల్లిద్వారాతప్ప గాలినిగూడ పీల్చవీలులేదు. అలా పెరిగిన యువకుడు, భార్యను లైంగికంగా పైపైన మాత్రమే పాల్గొనడంతప్ప, లోతుగ ప్రేమించలేడు, ఎప్పటికీ నేరస్తుడుగా అవిటివాడుగ తప్ప స్వేచ్ఛావాయువులను పీల్చలేడు. వినాశకరమైంది, మింగివేసేది అయిన తల్లియొక్క ప్రభావం తన ఆకృతికి విరుద్ధపక్షము, (Negative aspect of mother figure), తల్లి ప్రాణాన్ని ఇవ్వగలదు; తీయగలదు, పునరుజ్జీవింపజేసేది ఆమే, నాశనంచేసేది ఆమే; ఆమె ప్రేమతో అద్భుతాలను చేయగలదు-ఆమె

బాధించినంతగా మరొకరు బాధించలేరు. మరొక ప్రతిమలలో హిందువుల కాకవలె స్వప్న ప్రతీకలలో తల్లియొక్క ఈ రెండువిరుద్ధరూపాలు కనిపిస్తాయి. యీఅనురాగం పితృబద్ధమైన సందర్భాలలో మానసిక అనారోగ్యంయొక్క, మరొకరూపం కనిపిస్తుంది.

ఈ అనారోగ్యరూపాన్ని వివరించే ఉదాహరణలో, తల్లి నిరాదరంగా నిరాసక్తంగా ఉంటే, తండ్రి తల్లి నిరాదరణ కారణంగా తన ఆదరాభిమానాల నన్నింటిని కొడుకుమీద కేంద్రీకరిస్తాడు. అతడు ''మంచి తండ్రే'' కాని అదేసమయంలో అధికారాన్నిగూడ చెలాయిస్తాడు. కొడుకు ప్రవర్తనకు సంతోషించినప్పుడెల్ల అతనిని మెచ్చుకొంటాడు. అతనికి బహుమతులిస్తాడు. వాత్సల్యం కురిపిస్తాడు; కొడుకు ప్రవర్తన కష్టం కలిగిస్తే, అతడు దూరమవుతాడు, కసురుకొంటాడు. తండ్రినుంచి తనకు లభించేది వాత్సల్యం ఒకటే గనుక కొడుకు దాసపద్ధతిలో తండ్రికి బద్ధుడవుతాడు. అతని జీవిత లక్ష్యం తండ్రిని సంతోషపెట్టడమవుతుంది - అదు సఫలీకృతుడైనప్పుడెల్ల సంతోషపడతాడు. భద్రతను, తృప్తిని పొందుతాడు. కాని అతడు తప్పుచేసినప్పుడు, తండ్రిని సంతోషపెట్టలేకపోయినప్పుడు, తానొక గడ్డిపోచనైనట్లు, తననెవరు ప్రేమించడం లేదని, తన నందరు వదిలివేశారని క్లేశపడతాడు. తరువాత జీవితంలో ఇటువంటి పురుషుడు అదే పద్ధతిలో (దాసపద్ధతిలో) బంధించుకోవడానికి తగిన పితృ ఆకృతి (father figure)ని వెతుక్కొంటాడు. తండ్రి మెప్పును పొందడంలో గలిగిన జయాపజయాలను బట్టి అతని జీవితం గతుకుల మయమవుతుంది. అటువంటి మగవారు తమ సామాజిక పాత్రలను చక్కగానే నిర్వహిస్తారు. ఎంచుకొన్న తండ్రిప్రతిమ (chosen father figure) వారిలో ఎలా మెలగాలో అర్థం చేసుకుంటే వారు బుజువర్తనలు, నమ్మకస్తులు అవుతారుగాని, వీరు స్త్రీలకు మాత్రం దూరంగా, వేరేగా ఉంటారు. వీరి దృష్టిలో స్త్రీ ''పరమార్థం'' (central significance) కాదు; మామూలుగ వీరికి ఆమె అంటె తిరస్కారము; ఈ తిరస్కారం, తండ్రి చిన్నపిల్లల యెడచూపించె ఆపేక్షలాంటి ముసుగు ధరిస్తుంది. ఒకస్త్రీని, మొదట్లో వీరు తమ పురులక్షణంతో ఆకట్టుకోవచ్చు కాక. కాని వీరిని పెళ్ళిచేసుకొన్న ఆస్త్రీ, తన భర్త జీవితంలో పితృ ఆకృతికి ప్రథమస్థానమని, తనకు రెండవస్థానాన్ని నింపవలసిన దుర్గతి పట్టిందని ఎప్పుడైన గ్రహిస్తే, ఆమెకు నిస్పృహ కలుగుతుంది. కాని ఆస్త్రీగూడ పితృబద్ధురాగిణి అయి ఉంటేతప్ప, చపలచిత్త అయిని బిడ్డను చూసినట్లు తనను చూసే భర్తతో ఆమె సుఖించలేదు.

పరస్పరం ప్రేమలేని తల్లిదండ్రుల జంట ఒకరకం. అలాగని వారు బహిరంగంగా పోట్లాడుకోరు (పైకి బాగానే ఉంటారు). తమ అసంతృప్తిని ఏరకంగాను బయపెట్టుకోరు. ఇటువంటి తల్లిదండ్రులున్న బిడ్డకు కలిగే (అనారోగ్యం) న్యూరోటిక్ ప్రేమ మరింత క్లిష్టంగా తయారవుతుంది. అదే సమయంలో, వారిమధ్య ఉన్నదూరం (remoteness) వారికి బిడ్డలతో ఉన్న సంబంధాలలోని స్వచ్ఛతను నాశనం చేస్తుంది. అటువంటప్పుడు బిడ్డకు లభించేది నిర్దోషత (పొడి-) వాతావరణానుభవం మాత్రమే. కాని ఈవాతావరణం ఇటు తల్లితో అటు తండ్రితోగాని సన్నిహిత సంబంధానికి అనుమతించదు. అందుకని బిడ్డ కలవరం చెంది భీతావహులమవుతుంది. తల్లిదండ్రులు ఏమనుకొనేది, ఏమనుభవించేది ఆబిడ్డకు ఇదమిద్ధంగా తెలియదు. ఆ వాతావరణంలో ఎప్పుడూ ఏదో ఒక అజ్ఞాతవిషయం ఒకమార్మిక విషయం ఉన్నట్లు ఆ బిడ్డకు అనిపిస్తుంటుంది. ఫలితంగా ఆబిడ్డ జీవితం తనస్వంత

ప్రపంచంలోకి, పగటికలలోకి ఉపసంహరించుకొని వాస్తవానికి దూరంగా జరుగుతుంది. తరువాత తన భవిష్య జీవితంలో ప్రేమ సంబంధాలలో ఇదే దృక్పథాన్ని అలవర్చుకుని అంటిపెట్టుకొని ఉంటుంది.

అంతేకాక, ఈ ఉపసంహరణ వాస్తవప్రపంచం నుంచి ఊహాలోకాల్లోకి ఉపసంహరించుకోవడం. ఒకరకమైన తీవ్ర వ్యాకులతకు, ఈ ప్రపంచంలో గట్టిగ నిలదొక్కు కోలేదనే సంవేదనకు దారితీస్తుంది. తీవ్ర ఉద్రేకాన్ని అనుభవించడానికి ఇదొక్కటే మార్గమన్నట్లు, ఇది తరచు స్వపీడన కామప్రవృత్తి (Maso chistic tendencies) తనను హీనంగా చూడబడి, భాగస్వామి చేతిలో బాధింపబడడంవలన లైంగిక తృప్తిని పొందలేని రోగగ్రస్తస్థితికి దారితీస్తుంది. ఎక్కువగ అటువంటి ఆడవారు పెద్దగా అరచి గోలపెట్టి నలుగురిని పోగుచేసేమగ డంటే ఇష్టపడతారు. వీరు అర్థవంతంగా ప్రవర్తించే సామాన్యమైన మగడంటే ఇష్టపడరు. ఎందుకంటే అది ఆమెలోని బిగువును (tension) భయాన్ని తొలగిస్తుంది. తనను బాధించే ప్రేమ తాటస్థ్యాన్ని (affective neutrality) తనుకు తెలియకుండానే అటువంటి ప్రవర్తనను మగవారిలో రేకెత్తిస్తారు. ఎక్కువగ కనిపించే ఇతర అంధప్రేమ (Irrational love) రూపాలు దిగువ పొందుపరుస్తున్నాము. కాని ఈ రూపాలకు మూలకారకాలైన విశిష్టతైన విషయాల విశ్లేషణకు పూనుకోము.

తరచు మనకు ఎదురయ్యేది, సినిమాలలో, నవలలో ''మహాప్రేమ'' (great love)గా కీర్తింపబడేది, భావించబడేది ఆరాధన ప్రేమ (idolatrous love), తన అంతఃశక్తుల సృజనాత్మక వికాసంలో పాదుకొని ఉన్న తాదాత్మ్యభావాన్ని (తనను తాను గుర్తించడాన్ని) అహంతో నేను అనే భావాన్ని (I-ness) ను గుర్తించే స్థాయికి ఎదగని వ్యక్తిమాత్రమే ప్రేమించిన వ్యక్తిని ''ఆరాధించ'' పూనుకొంటాడు. తన శక్తులకతడు దూరుడై, వాటినే పరమార్థంగా ఎంచుకొనే సర్వ, ప్రేమానందకాంతిమూర్తిగా ఆరాధింపబడిన ప్రేమికునిలో దర్శిస్తాడు. ఈ ప్రక్రియలో తన బలమంతా వంచితమైపోగా ప్రేమికునిలో తన్నుతాను దర్శించడానికి పోగొట్టుకొంటాడు. మామూలుగ, ఏ వ్యక్తిగూడ అతని (లేక ఆమె) ఆరాధకుని ఆశలకనుగుణంగా పెరగలేరుకనుక నిరాశ నెలకొనక తప్పదు, విరుదుగా మరొక సినీమాలో లేక నవలలో నాయకుడిని ఆశ్రయించక తప్పదు. ఒక్కొక్కమాటు ఇది అనంతవలయంగా సాగుతుంది. ప్రారంభంలో ప్రేమానుభవం తీవ్రంగాను, ఆకస్మికంగాను ఉండడం ఈ ఆరాధనప్రేమ ముఖ్యలక్షణము. ఈ ఆరాధన ప్రేమను తరచు నిజమైన ప్రేమగా, మహా ప్రేమగా అభివర్ణించుకుంటారు. కాని అది ప్రేమ గాఢతను, లోతును ప్రతిబింబించవలసి ఉండగా ఆరాధకుని ఆకలిని, నిరాశను మాత్రమే ప్రదర్శిస్తుంది. ఇది ఇద్దరు వ్యక్తుల పరస్పరారాధనలో అరుదైన విషయమేమీకాదు. అటువంటి కొన్ని విపరీతమైన సందర్భాలలో ఇది ''ఒకే భ్రాంతిని పంచుకొనే ద్వంద్వవ్యక్తుల'' త్వాన్ని ప్రతిబింబిస్తుంది. (సశేషం)

Printed, Published and Edited by ALAPATI RAVINDRANATH at Kala Jyothi Process Pvt. Ltd., 1-1-60/5, Iftekar Mansion Lane, R.T.C. X Roads, Musheerabad, Hyd-20. Ph. 612436, 612337.
Editorial NE T
Plot No. 337 A, Road No. 10, Jubilee Hills, Hyderabad-500 034. Ph. 247717

# కొత్త రుచులు
# ఆప్కో చేనేతలు

విశిష్టమైన రూపకల్పనల్లో నాణ్యమైన
చేతి అద్దకపు అద్భుతాలు

ఈ తరుణంలో
మీ అభిరుచులకు అనుగుణంగా ఎన్నెన్నో రకాలు
అదునాతనమైన నేతల్లో సాంప్రదాయపు సొంపుల్లో
కళ్లు జిగేలుమనిపిస్తాయి.

అన్ని సందర్భాలలో సరిపోయే సరికొత్తరకాల్లో

## ఆప్కో చేనేతలు

అపూర్వ కళా ఖండాలనుబోలు
గుంటూరు, గద్వాల, వెంకటగిరి జరీ చీరలు;
సిద్దిపేట, ఉప్పాడ, కొత్తపల్లి, బుటా చీరెలు, పుట్టపాక, నారాయణపేట, ధర్మవరం, పోచంపల్లి టై అండ్ చీరెలు, దుప్పట్లు, తువ్వాళ్లు, లుంగీలు, ధోవతులు, మరెన్నో చేనేతలు

సామాన్య కుటుంబీకులకు పనికివచ్చే చీరెలు, ధోవతులు చౌక ధరలలో
కంటికింపైన డిజైన్లలో పాలియెస్టర్ చొక్కాలు

## మీకు దగ్గరలోగల ఆప్కో ఫ్యాబ్రిక్స్
విక్రయశాలను నేడే దర్శించండి

''సులభ వాయిదాలపై అరువు సౌకర్యంగలదు''

APSHWCSL

ది ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ హ్యాండ్లూం వీవర్స్
కో ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్,
హైదరాబాదు-500 029.

MISIMI/ మిసిమి RNI Regd No.45042/90 Telugu Monthly Hyderabad-500 020

Postal Regd. No.H/SD/191


# "అన్ని బ్యాంకులకన్నా వడ్డీ మిన్న ఆప్కాబ్ అందించే పొదుపు పథకాలలో"

# 46 రోజులకు 11.25%

కాలపరిమితి ధరావతులపై ఆప్కాబ్ అందిస్తున్న వడ్డీరేట్లు
(01-3-1993 నుంచి అమలులో)

| కాలపరిమితి | వడ్డీరేటు |
|---|---|
| ★ 46 రోజుల నుండి 270 రోజుల వరకు | 11.25 |
| ★ 271 రోజుల నుండి 1 సం. లోపు | 11.00 |
| ★ ఒక సంవత్సరము ఆపైన | 11.25 |
| సేవింగ్స్ బ్యాంక్ ఖాతా | 6.25% |

ఆప్కాబ్‌లో ఉన్నాయి పెట్టుబడికి, పొదుపుకు అనేక పథకాలు. ★ గృహలక్ష్మి డిపాజిట్ స్కీమ్ ★ స్వర్ణఫల డిపాజిట్ స్కీమ్ ★ మారేజి డిపాజిట్ స్కీమ్ ★ హయ్యర్ ఎడ్యుకేషన్ డిపాజిట్ స్కీమ్ ★ క్యాష్ సర్టిఫికెట్ స్కీమ్ ★ బాలసహాయ డిపాజిట్ స్కీమ్ ★ రికరింగ్ డిపాజిట్ స్కీమ్ ★ పెన్షన్ డిపాజిట్ స్కీమ్ సేవింగ్స్ బ్యాంక్ అక్కౌంట్ ★ ఎన్.ఆర్.ఐ. (రు) మరియు ★ హోమ్‌లోన్ అక్కౌంట్.

APCOB

## ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు లి॥.

(షెడ్యూల్డ్ బ్యాంకు)
ట్రూప్ బజార్, హైదరాబాదు
ఫోన్: 44481, 44482, 44483

బ్రాంచీలు: విద్యానగర్ 615192 ★ మలక్‌పేట్ 528983 ★ నారాయణగూడ 664909 ★ విద్యుత్ సౌధ 220378 ★ సికింద్రాబాద్ 76172 ★ సైదాబాద్ కాలనీ 877401 ★ బౌద్ధనగర్ 865518 ★ హిమాయత్ నగర్ 232837 ★ తార్నాక 869351 ★ మాసాబ్‌టాంక్ 225451 ★ దిల్‌సుక్‌నగర్ 875539 ★ చార్మినార్ 524161 ★ బాగ్‌లింగంపల్లి 668944 ★ లోతుకుంట 845527 ★ తార్నాక బ్రాంచ్ ఎక్స్‌టెన్షన్ కౌంటర్ (ఎపిడిడిసియస్ ఆవరణలో) 869308 ★ తిరుపతి 22428.

**సదా మీ క్షేమాన్ని కాంక్షించే బ్యాంక్ ఆప్కాబ్**

(భారతీయ రిజర్వు బ్యాంకు వారి ఆదేశాల మేరకు అన్ని రేట్లు రివిజన్‌కు లోబడి ఉంటాయి.)